# జనవాహిని





మెగాస్టార్‌తో మృణాల్ రొమాన్స్ 12లో



ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -06 ఆదివారం 9-9-2023 పేజీలు -4. వెల రూ.2/-


# కెసిఆర్ దూరదృష్టితోనే తెలంగాణ అభివృద్ధి

- మౌలిక వసతుల కల్పనతోనే రియల్ బూమ్
- నగర శాంతిభద్రతలకు ప్రభుత్వం పెద్దపీట
- రియల్ సదస్సులో ఐటీ మంత్రి కేటీఆర్





హైదరాబాద్,సెప్టెంబర్9జనవాహిని హైదరాబాద్‌లో పెరుగుతున్న భూముల ధరలు, జరుగుతున్న అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రత్యేకించి హైదరాబాద్‌లో రియల్ అభివృద్ధి అన్నది ఇక్కడ మౌలిక వసతుల కల్పన వల్లనే జరిగిందని అన్నారు. ఏ నగరమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సమష్టిగా, బ్యాలెన్సింగ్‌గా పట్టణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన టైమ్స్ ఆఫ్ ఇండియా, టైమ్స్ మెగా ప్రాపర్టీ ఎక్స్ పో-2023ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. రాజధాని నగరానికి ఏ రంగంలో పెట్టుబడులు రావాలన్నా.. శాంతి భద్రతలు చక్కగా ఉండాలన్నారు. గతంలో ఏ పండుగొచ్చినా హైదరాబాద్‌లో వారం రోజుల పాటు కర్ఫ్యూ ఉండేదని, అయితే తెలంగాణ వచ్చిన తర్వాత అలాంటి పరిస్థితి ఇప్పటివరకు రాలేదని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగం హైదరాబాద్?కే పరిమితం కాలేదు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పెరిగిందని వెల్లడించారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసు

- టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్
- నంద్యాలలో అరెస్ట్..విజయవాడకు తరలింపు
- ఏ కారణంతో అరెస్ట్ చేశారంటూ బాబు నిలదీత
- చంద్రబాబు అరెస్ట్‌పై కారణాలు ప్రశ్నించిన టిడిపి నేతలు



# టీఎస్ టెట్ హాల్‌టికెట్లు విడుదల

అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో





2లో


# అట్టహాసంగా జి20 సదస్సు ప్రారంభం


## సదస్సును ప్రారంభించిన ప్రధాని మోడీ

## మొరాకో భూకంప మృతులకు నివాళి

### జీ20 దేశాల కూటమిలో ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం

న్యూఢిల్లీ,సెప్టెంబర్9ల జనవాహిని భారత్ తొలిసారిగా అతిథ్యమిస్తున్న జీ-20 శిఖరాగ్ర సదస్సు ఢిల్లీ వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచ దేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సదస్సు ప్రారంభించారు. తన ప్రసంగంతో మోడీ సదస్సును ప్రారంభించారు. ప్రారంభోపన్యాసం లో మోడీ మొరాకోలో సంభవించిన భూకంపంపై స్పందించారు. మొరాకోలో భూకంపం సంభవించడం చాలా విరాచకరమని ప్రధాని మోడీ అన్నారు. భూకంపంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకృతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మొరాకోకు భారత్ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు జీ-20 సదస్సు జరిగే భారత్ మండపం వద్ద.. ప్రపంచ నేతలకు ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలికారు. ఆఫ్రికన్ యూనియన్‌కు జీ20 దేశాల కూటమిలో శాశ్వత సభ్యత్వం ఇచ్చినట్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రకటించారు.






## స్కిల్ డెవలప్‌మెంట్‌లో 550 కోట్ల స్కామ్

- స్కామ్‌లో ప్రభుత్వానికి 371 కోట్ల నష్టం
- నకిలీ ఇన్ వాయిస్ ద్వారా షెల్
- కంపెనీలకు నిధులు మళ్లింపు
- మీడియా సమావేశంలో సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్




అమరావతి,సెప్టెంబర్9రాయల్ పోస్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబు అరెస్టుపై సీఐడీ అడిషనల్ డీజీ సంజయ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం 6 గంటలకు నంద్యాలలో చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పేరిట 550 కోట్ల స్కామ్ జరిగినట్లు పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి 371 కోట్ల నష్టం వచ్చిందని చెప్పారు. నకిలీ ఇన్ వాయిస్ ద్వారా షెల్ కంపెనీలకు నిధులు మళ్లించినట్లు తెలిపారు.

# చంద్రబాబు అరెస్ట్‌లో రాజకీయం లేదు

## అవినీతి జరగలేదని నిరూపించుకోవాలి: సజ్జల



అమరావతి,సెప్టెంబర్9జనవాహిని చంద్రబాబు అరెస్ట్‌లో ఎలాంటి రాజకీయ కోణం లేదని ప్రభుత్వ సల హాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో అవినీతి జరగలేదని చంద్రబాబు నా యుడు నిరూపిం చుకో వాలని, వస్తు న్న ఆరోపణలపై బాధ్యతా యుతమైన రాజకీయ నాయ కుడిగా హుందాగా వివరణ ఇవ్వాలని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

వాస్తవా లను ప్రభుత్వం తరఫున ప్రజల్లోకి తీసు¯ ళ్తున్నామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు అరెస్టుపై తాడేపల్లిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన సజ్జల.. స్కామ్ లో బాబు ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినా అరెస్టు చేస్తున్నారని అనడం సరైంది కాదన్నారు. ప్రాథమిక రిపోర్టులో లేనంత మాత్రాన అరెస్టు చేయకుండా ఉండరని చెప్పారు. 2017, 2018 లో రూ.371 కోట్లలో రూ.240 కోట్లు దారి మళ్లించినట్లు ఆరోపణలు వచ్చాయని వెల్లడించారు. షెల్ కంపెనీల ద్వారా ఇదంతా జరిగిందని అన్నారు.

# ఢిల్లీ డిక్లరేషన్‌లో గొప్పేముంది?

క్యివ్:జనవాహిని భారత దేశం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని ప్రకటించిన ఢిల్లీ డిక్లరేషన్‌కు సభ్యదేశాలు ఆమోదం తెలిపాయి. ఇందులో ప్రస్తావించిన ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించిన అంశాన్ని కూడా జీ20 దేశాలు ఆమోదించాయానీ ఢిల్లీ డిక్లరేషన్‌లో ఉక్రెయిన్ యుద్ధం అంశంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు ఉక్రెయిన్ విదేశాంగ శాఖ.ఉక్రెయిన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఒలెగ్ నికోలెంకో తన ఎక్స్(ట్విట్టర్) ద్వారా డిక్లరేషన్‌పై స్పందిస్తూ భారత్ ప్రతిపాదించిన ఢిల్లీ డిక్లరేషన్‌లో ఎక్కడా రష్యా పేరును ప్రస్తావించకుండా డాక్యుమెంటేషన్ చేసి ఆమోదం పొందడంలో గొప్పేముందని ప్రశ్నించారు. పదాల అమరిక






విషయంలో నేర్పును కనబరచి సమావేశాల్లో మా ప్రస్తావన తీసుకొచ్చినందుకు జీ20 భాగస్వామ్య దేశాలకు కృతజ్ఞతలు చెబుతూ మాకు కూడా సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించి ఉంటే ఇక్కడి పరిస్థితులను కళ్ళకు కట్టేవాళ్లమని అన్నారు.ఢిల్లీ డిక్లరేషన్‌లో పదాలను ఈ విధంగా వాడి ఉంటే మరింత అర్ధవంతంగానూ వాస్తవానికి దగ్గరగానూ ఉండేదని చెబుతూ డిక్లరేషన్‌ను సవరించి మరీ చూపించారు.

# పిచ్చోడు లండన్‌కు.. మంచోడు జైలుకు

## చంద్రబాబుఅరెస్ట్‌పై మండిపడ్డ లోకేశ్




కోనసీమ,సెప్టెంబర్9జనవాహిని టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో ఏపీ అట్టుడుకుతోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్వీట్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేదని.. ఎందుకు అరెస్టో తెలియదని.. ఇదే రాజారెడ్డి రాజ్యాంగమని.. నారా లోకేష్ తెలిపారు. 'పిచ్చోడు లండన్ కి... మంచోడు జైలుకి... ఇది కదా రాజారెడ్డి రాజ్యాంగం. ఎఫ్ఐఆర్‌లో పేరు లేదు.. ఎందుకు అరెస్ట్ చేస్తున్నారో తెలియదు.. మిగిలేది కేవలం లండన్ పిచ్చోడి కళ్లలో ఆనందం. నువ్వు తల కిందులుగా తపస్సు చేసినా చంద్రుడిపై అవినీతి మచ్చ వెయ్యడం సాధ్యం కాదు సైకో జగన్' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.మరోవైపు పొదలాడ యువగళం క్యాంప్ సైట్ వద్ద నారా లోకేష్‌ను రాజోలు సీఐ గోవిందరాజు అడ్డుకున్నారు. సీఐతో లోకేష్ వాగ్వాదానికి దిగారు. ఏ విధమైన నోటీస్ ఇవ్వకుండా ఎలా అడ్డుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రిని చూసేందుకు వెళ్ళే హక్కు తనకు లేదా? అని ప్రశ్నించారు. దీంతో నేలపై బౌఠాయించి లోకేష్ నిరసనకు దిగారు. ఈ క్రమంలోనే పొదలాడ యువగళం క్యాంప్ సైట్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# సంపాదకీయం

## వసుధైక కుటుంబ లక్ష్యంతో జి20 సదస్సు !

భారతదేశం ఆత్మ ఎప్పటికీ వసుదైక కుటుంబమనే సద్భావనతో నిండివున్నది. ప్రపంచమంతా ఒక్కటే..సర్వే జనా సుఖినోభవంతు.. అన్నది మన సంప్రదాయం. మన ఆశయం. దానికే కట్టుబడి భారత్ ముందుకు సాగింది. తరతరాలుగా సాగుతోంది. విశ్వజనీన సంక్షేమం మన లక్ష్యం. అది మన జీవనధార. మన పురాణాలు, ఇతిహాసాలు ఇదే చెప్పాయి. ఆచరించాయి. మన పురాణ పురుషులు, పూర్వులు, రుషులు అంతా ఇదే చెప్పారు. చెప్పిన ఆదర్శాలను ఆచరించారు. ఇంతటి ఉదాత్త లక్షణాలు ఉన్న ఈ దేశం ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా, దాడులు జరిగినా, మతం,సంస్కృతిపై విదేశీ దాడులు జరిగినా తన జీవనధారను విడిచి పెట్టలేదు. తన ఆత్మను వదులు కోలేదు. ఇంతటి ఉదాత్త పరపంపర కలిగివున్న మన భారతదేశం నిర్వహిస్తున్న జి20 సదస్సు కూడా ఇదే లక్ష్యంతో



ముందుకు సాగాలని నిర్ణయించడం ఎంతో ముదావహం. ప్రపంచ మానవాళి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సదస్సు నిర్వహించుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. వెనకబడిన దేశాలను ఆదుకోవడ మన్నది ఈ సదస్సు ప్రధాన లక్ష్యంగా ఉంది. అన్ని దేశాలు కలసి వెనకబడ్డ దేశాలను ముందుకు తీసుకుని వెళ్లడం బాధ్యతగా తీసుకోవాలన్న ఉదాత్త ఆశయం దాగి ఉంది. నిజానికి భారతదేశం అధ్యక్షతన జీ20 నిర్వహించుకోవడం ఎన్నో రకాలు విశిష్టమైనదిగా చెప్పుకోవాలి. అధ్యక్ష హోదాలో వర్ధమాన దేశాల కీలక సమస్యలు-ప్రాథమ్యాలపై భారత్ నిశితంగా దృష్టి సారించింది. అలాగే దక్షిణార్ధగోళ దేశాల గళాన్ని గట్టిగా వినిపించింది. వాతావరణ కార్యాచరణ-నిధుల సమీకరణ, ఇంధన పరివర్తన, 'ఎస్‌డిజి' లక్ష్యాల సాధన, సాంకేతిక పరిజ్ఞాన పరివర్తన వగైరాలపై ఆకాంక్షలు పెంచింది. సంబంధిత కార్యక్రమాలు, కార్యకలాపాలలో దేశవ్యాప్తంగా విస్తృత ప్రజా భాగస్వామ్యమే లక్ష్యంగా ముందుకు సాగింది. భారతదేశ జీ20 అధ్యక్ష పదవికి ఎనలేని విశిష్టతను ఆపాదించింది. భారత జీ20 అధ్యక్షత బాధ్యతను 'ప్రజల అధ్యక్ష పదవి'గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఇది ఒక వివరణ మాత్రమే కాదు... ప్రేరణ కూడా! దేశవ్యాప్త మేధస్సుతోపాటు శక్తిసామర్థ్యాల సద్వినియోగం చిరస్మరణీయ జీ20 సృష్టికి ఎలా దోహదం చేయగలదో ఈ వ్యాఖ్య ప్రస్ఫుటం చేస్తుంది. 1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి. దీంతో 1999 బెర్లిన్‌లో తొలిసారి జీ20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి జీ20 ప్రధాన కార్యాలయం వంటిది ఏమీ లేదు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకొంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం జీ20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్‌లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు. వీటికి అదనంగా ఆహ్వానిత దేశాలు సంస్థలు ఉంటాయి. 2008 నుంచి స్పెయిన్ శాశ్వత ఆహ్వానిత దేశం. జీ20లో పాకిస్థాన్ లేదు. 2019లో నెదర్లాండ్స్, స్పెయిన్, థాయ్‌లాండ్, చిలీ, సింగపూర్, వియత్నాం, ఈజిప్ట్, సెనెగల్‌లను ఆహ్వానించారు. ఇక సంస్థల విషయానికి వస్తే వరల్డ్ బ్యాంక్, ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఓఈసీడీ, డబ్ల్యూహెచ్‌వో, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో, ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు దీనికి హాజరవుతాయి.జీ20 దేశాలు ముఖ్యంగా విస్తృత మైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి. జీ20 దేశాలు ముఖ్యంగా విస్తృతమైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి. ఈ లక్ష్యాలకు అనుగుణంగా భారతదేశం ముందుగా దేశం లోని వివిధ ప్రాంతాల్లో జి20 లక్ష్యాలపై చర్చించింది.అన్ని రాష్ట్రాల్లో చర్చించి ముందుకు సాగారు. భారత దేశ జీ20 అధ్యక్ష బాధ్యతల్లో భాగంగా దేశంలోని 60 నగరాల్లో నిర్వహించిన సుమారు 220 సదస్సులు, సమావేశాలకు దాదాపు 30వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. అదేవిధంగా అనుబంధ కార్యక్రమాల్లో లక్షకుపైగా పాలుపంచుకున్నారు. మొత్తంమీద దేశం నలుమూలల నుంచి పౌరుల భాగ స్వామ్యం తో జీ20 అనేక విధాలుగా ప్రజలతో మమేకమైంది. సంబంధిత మంత్రిత్వ శాఖలన్నీ ఈ కార్యక్రమాలు, కార్యకలా పాల్లో ఎంతో శ్రద్ధతో తమవంతు పాత్ర పోషించాయి. విద్యా మంత్రిత్వశాఖ ప్రజా భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం సహా విభిన్న భాగస్వాముల ఉత్సాహభరిత చొరవను చవిచూసింది. రాష్ట్ర, జిల్లా, సమితి, పంచాయతీ, పాఠశాల దాకా వివిధ స్థాయిలలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వీటిద్వారా జీ20, జాతీయ విద్యా విధానం, ప్రాథమిక అభ్యాసం,గణిత పరిజ్ఞానంసహా భారత అధ్యక్ష పదవి కేంద్రంగాగల ప్రాధాన్యతలపై అవగాహన కల్పించారు. . మొత్తంగా ఈ కార్యకలాపాలు, కార్యక్రమాల్లో 23.3 కోట్ల మంది సమష్టిగా పాల్గొన్నారు. వీరిలో 15.7 కోట్ల మంది విద్యార్థులు, 25.5 లక్షల మంది ఉపాధ్యాయులు, 51.1 లక్షల మంది పౌర సమాజ సభ్యులు కూడా ఉన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసు

నంద్యాల,సెప్టెంబర్9: తనను కూడా అరెస్ట్ చేస్తారేమో..అయినా భయపడను అన్న రెండ్రోజులకే అనుకున్నట్లుగానే టిడిపి అధినేత, మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం తెల్లవారు జామున నంద్యాలో అరెస్ట్ చేసి విజయవాడకు తరలించారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబును పోలీసులు అరెస్టు చేశారు. తొలుత నంద్యాలలోని ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద ఆయన బస చేసిన బస్సు వద్దకు పోలీసులు చేరుకున్నారు. ఆయనతో మాట్లాడి అదుపులోకి తీసుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి చంద్రబాబును అరెస్టు చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయన కాన్వారులోనే ఎన్‌ఎస్‌జీ భద్రతతో విజయవాడ తరలిస్తున్నట్లు తెలిపారు. అరెస్టుకు సంబంధించిన పత్రాలపై చంద్రబాబు సంతకం చేశారు. విజయవాడలోని ఏసీబీ కోర్టులో చంద్రబాబును హాజరుపరిచే అవకాశం ఉంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. నాహక్కులు ఎందుకు ఉల్లంఘిస్తున్నారని ప్రశ్నించారు. నేను తప్పు చేస్తే నడిరోడ్డులో ఉరేయండి అని అన్నారు. ఏ చట్టప్రకారం నన్ను అరెస్టు చేస్తారు చంద్రబాబు ప్రశ్నించారు. ప్రాథమిక ఆధారాలు లేకుండా ఎలా అదుపులోకి తీసుకుంటారని గట్టిగానే ప్రశ్నించారు. అయితే హైకోర్టుకు ప్రాథమిక ఆధారాలు ఇచ్చామని పోలీసులు తెలిపారు. మరోవైపు చంద్రబాబు తరపున న్యాయవాదులు పోలీసులతో వాదింఆరు. ఆధారాలు చూపించాలని అడిగారు. రిమాండ్ రిపోర్టులో అన్నీ ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఎఫ్‌ఐఆర్ ఇస్తామన్నారు. అయితే ప్రాథమిక ఆధారాలు చూపించాల్సిందేనని న్యాయవాదులు పట్టుబట్టారు. సూపర్‌వైజర్ ఆఫీసర్ రావాల్సిన అధికారం ఏముందని చంద్రబాబు పోలీసులను ప్రశ్నించారు. మరోవైపు మీడియాను పోలీసులు దూరంగా పంపించివేశారు. పోలీసులతో న్యాయవాదులు చర్చించారు. అరెస్టు పత్రాలను వారు పరిశీలించారు. అయితే కొన్ని గంటల్లో అన్ని పత్రాలు ఇస్తామని పోలీసులు తెలిపారు. ఎఫ్‌ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని న్యాయవాదులు ప్రశ్నించారు. ఎఫ్‌ఐఆర్ పేరు లేకుండా ఎలా అరెస్టు చేస్తారని ఈ సందర్భంగా తెదేపా అధినేత పోలీసులను ప్రశ్నించారు. తనని అరెస్టు చేసే ముందు ఆ పత్రాలను ఇవ్వాలని అన్నారు. అయితే అరెస్టు చేశాక తగిన పత్రాలు ఇస్తామని పోలీసులు పేర్కొన్నారు. దేని గురించి అరెస్టు చేస్తారనే అడిగే హక్కు సామాన్యులకు కూడా ఉందని చంద్రబాబు అన్నారు. అరెస్టు నోటీసులు ఇచ్చామని పోలీసులు చెబుతున్నారు. డీకే బసు కేసు ప్రకారం వ్యవహరించామని పోలీసులు చెబుతున్నారు. 24 గంటల్లో అరెస్టుకు కారణాలతో కూడిన పత్రాలు ఇస్తామని పోలీసులు చెప్పారు.అంతకుముందు చంద్రబాబు బస చేసిన ఆర్.కె.ఫంక్షన్ హాల్ వద్ద తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అరెస్టు చేస్తారని పుకార్లు రావడంతో నంద్యాల, కర్నూలు జిల్లాల ముఖ్యనాయకులు చంద్రబాబు బసచేసిన నంద్యాల ఆర్‌కె ఫంక్షన్‌హాలుకు చేరుకున్నారు. ఇటీవల ఆయనకు ఐటి నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో తనను అరెస్టు చేసే అవకాశం ఉందని చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. శుక్రవారం నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు బహిరంగసభ అనంతరం ఆరెకె ఫంక్షన్‌హాలులో బసచేస్తున్నారు. ఈ వార్త తెలిసిన నాయకులు, మీడియా ప్రతినిధులు అంతా అక్కడే ఉన్నారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి కర్నూలు, నంద్యాల జిల్లాల ముఖ్య నాయకులు వచ్చారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో అరెస్టు చేస్తారనే సమాచారం వచ్చిందని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు మ్లలెల రాజశేఖర్‌గౌడ్ మీడియా తో మాట్లాడు తూ చెప్పారు. మానాయకుడిని అరెస్టు చేస్తే ఊరుకోమని తామంతా అడ్డుకుంటామని ఆయన తెలిపారు. అవినీతిపరుడైన వైఎస్.జగన్‌ను అరెస్టు చేస్తే అడ్డుకున్నారని మా నాయకుడిని అరెస్టు చేస్తే తామెలా ఊరుకుంటామని అన్నారు.

# పవన్ ప్రత్యేక విమానానికి పోలీసుల అనుమతి నిరాకరణ

విజయవాడ: విజయవాడలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. శాంతి భద్రతలు సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానానికి అనుమతిని పోలీసులు నిరాకరించారు. చంద్రబాబును కలిసేందుకు పవన్‌కు అనుమతి లేదని.. కుటుంబ సభ్యులకు తప్ప మరెవ్వరికీ పర్మిషన్ లేదని పోలీసులు స్పష్టం చేశారు. భువనేశ్వరి, లోకేశ్‌లకు అనుమతిస్తామని తెలిపారు. ఉద్రిక్తతలు కోసం పవన్ వస్తున్నారంటూ తమకు సమాచారం ఉందన్న పోలీసులు.. ఆ మేరకు పవన్ ప్రత్యేక విమానాన్ని అనుమతించవద్దని ఎయిర్‌పోర్టు అధికారులకు పోలీసులు సమాచారం పంపించారు.కాగా, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రధాన సూత్రధారి, పాత్రధారి చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో విధ్వంసం సృష్టించడానికి టీడీపీ కుట్రకు తెరలేపింది. చంద్రబాబుని తీసుకొచ్చే మార్గంలో అల్లర్లకు పథక రచన చేసింది. పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అన్ని జిల్లాల నేతలకు ఆదేశాలు అందినట్లు సమాచారం.పలు చోట్ల పోలీసులపై టీడీపీ గూండాలు దాడులకు పాల్పడ్డారు. ప్రజా జీవనాన్ని ఇబ్బంది పెట్టి.. శాంతి భద్రతల సమస్య సృష్టించాలంటూ టీడీపీ నేతలకు కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు అందినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులను రెచ్చగొట్టి తద్వారా మైలేజ్ పొందాలని టీడీపీ ప్లాన్ చేస్తోంది.




## టీఎస్ టెట్ హాల్‌టికెట్లు విడుదల

అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో




హైదరాబాద్,సెప్టెంబర్9: టీఎస్ టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అందుబాటులో ఉంచింది. ఈనెల 15న టెట్ పరీక్ష జరుగునుంది. తమ హాల్ టికెట్‌పై ఫోటో రానిపక్షంలో.. పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి, గెజిటెడ్ ఆఫీసర్ చేత సంతకం చేయించాలి. అనంతరం ఆ హాల్ టికెట్‌ను డీఈవోకి సమర్పిస్తే, పరిశీలించి పరీక్షకు అనుమతి ఇస్తారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్, పుట్టిన తేదీని నమోదుచేసి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 15న ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. ఫలితాలను ఈ నెల 27న వెల్లడించనున్నారు. టీఎస్ టెట్-2023 నోటిఫికేషన్ ఆగస్టు 1న విడుదలైన విషయం తెలిసిందే. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ఆగస్టు 2 నుంచి 16 వరకు జరిగింది. మొత్తం 2,83,620 అప్లికేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. టెట్‌కు 20 శాతం వెయిటేజ్ ఉన్న విషయం తెలిసిందే. మొత్తం 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. ఇందులో చైల్డ్ డెవలప్‌మెంట్‌కు 30 మార్కులు, జనరల్ తెలుగు 30 మార్కులు, ఇంగ్లిష్ 30, మిగిలిన స్జబెక్టులకు 60 మార్కుల చొప్పున కేటాయించారు. కాగా, ఉపాధ్యాయ నియామక పరీక్ష డీఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. మొత్తం 5089 పోస్టులను భర్తీ చేస్తున్నది. దీనికి సంబంధినంచిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 20 నుంచి ప్రారంభం కానుంది. అక్టోబర్ 21 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. నవంబర్ 20 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం పట్టణాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

## మొరాకోలో భూకంప విలయం

దాదాపు 632 మంది మృత్యువాత

న్యూఢిల్లీ,సెప్టెంబర్9 మొరాకోలో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దాదాపు 632 మంది ప్రాణాలు కోల్పోగా, కనీసం 329 మంది గాయపడ్డారు. రబత్ నుంచి మరకేష్ వరకు ప్రధాన పట్టణాల్లోని ప్రజలు భయాందోళనలతో తమ ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీశారు. భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మరకేష్‌కు దక్షిణ దిశలో దాదాపు 70 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉంది. ఉత్తర ఆఫ్రికాలోని అత్యంత ఎత్తయిన శిఖరం టౌబ్కల్ సమీపంలో ఈ భూకంప కేంద్రం ఉంది. ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ మొరాకో మీడియా ఈ వివరాలను వెల్లడించింది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సుల వోన్ డెర్ లెయెన్ ఇచ్చిన ట్వీట్‌లో, ఈ కష్టకాలంలో మొరాకో ప్రజలకు సంఘీభావం తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడినవారు సత్వరం కోలుకోవాలని ఆకాంక్షించారు. భూకంప బాధితులకు హుటాహుటిన సహాయపడిన అధికారులు, సిబ్బంది సేవలను ప్రశంసించారు. మొరాకో ఇంటీరియర్ మినిస్ట్రీ తెలిపిన సమాచారం ప్రకారం, మరకేష్‌లోని ఆసుపత్రులకు భూకంప బాధితులు పెద్ద ఎత్తున వస్తున్నారు. వీరందరికీ చికిత్స చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ భూకంపం వల్ల నష్టం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. ఉత్తర ఆఫ్రికాలో భూకంపాలు సంభవించడం చాలా అరుదు. పర్వత ప్రాంతాల్లో ఇంత భారీ భూకంపం రావడం అసాధారణ విషయమని భూకంప పర్యవేక్షక, హెచ్చరికల శాఖ తెలిపింది. అమెరికన్ జియొలాజికల్ సర్వే తెలిపిన వివరాల ప్రకారం ఈ భూకంపం శుక్రవారం రాత్రి 11.11 గంటలకు సంభవించింది. దీని తీవ్రత భూకంప లేఖినిపై 6.8గా నమోదైంది. ప్రజలు భయాందోళనలతో పరుగులు తీస్తున్నట్లు కనిపిస్తున్న వీడియోలను చాలా మంది సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు.

## నింతృత్వ పాలనకు చెంపపెట్టు

– ఉప ఎన్నికల ఫలితాలపై సుప్రియా సూలె

ముంబై,సెప్టెంబర్9: ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు నియంత పాలనను ప్రజలు తిరస్కరించారని నేషనలిస్ట్ కాన్ఫరెన్స్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, లోక్‌సభ సభ్యురాలు సుప్రియా సూలే అన్నారు. ఇటీవల ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల్లో నాలుగు స్థానాలను ఎఔఆఎం కూటమి గెలుచుకోవడంపై ఆమె స్పందించారు. ఎఔఆఎం కూటమి పార్టీల అభ్యర్థులకు ఓటేసి గెలిపించిన ప్రజలకు సుప్రియా సూలే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం పెరుగుదలకు వ్యతిరేకంగా ఓటేశారని, బీజేపీ నియంతృత్వ పాలనను తిరస్కరిం చారని ఆమె వ్యాఖ్యానించారు. అదేవిధంగా మహారాష్ట్రలో కరువు పరిస్థితులు, మరాఠా రిజర్వేషన్‌లపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని మహా సర్కారును డిమాండ్ చేశారు.

## గాలికి ఉచిత ఎరువుల హామీ

రైతులకు ఇచ్చిన హామీలన్న ఉత్తివే – సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన రేవంత్

హైదరాబాద్,సెప్టెంబర్9(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ఇచ్చిన ఉచిత ఎరువుల హామీ గాలికి పోయిందన్నారు. రైతులకు ఇచ్చిన అన్ని హామీలలాగే మాట ఇచ్చి వదిలేశారన్నారు. కేసీఆర్ మాట ఇచ్చి నిలబడరని మరోసారి రుజువైందన్నారు.

పైసలిచ్చి కొనుగోలు చేద్దామన్నా ఎరువులు దొరకడం లేదన్నారు. ఎరువుల కోసం రైతులు బారులు తీరారని రేవంత్ పేర్కొన్నారు. ఎరువుల కోసం రైతులు క్యూ లో చెప్పులు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సీఎం సొంత జిల్లా లో కూడా ఇదే పరిస్థితి నెలకొందన్నారు.యూరియా నిల్వలు పెట్టాలనే సోయి ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వం ఎరువులను మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకురావాలని రేవంత్ కోరారు.

# సీఐడీ ఆఫీసుకు చంద్రబాబు తరలింపు

కృష్ణా: స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అరెస్టయిన ప్రధాన నిందితుడు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని ఏపీ సీఐడీ విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టనుంది.



అంతకు ముందు ఆయన్ని సీఐడీ ఆఫీసుకు తరలించారు.. కాసేపట్లో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. అనంతరం కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ప్రధాన కుట్రదారుడైన చంద్రబాబుని శనివారం వేకువ ఝామునే నంద్యాలలో సీఐడీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇక కోర్టులో ప్రవేశపెట్టనున్న తరుణంలో.. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా విజయవాడ సివిల్ కోర్టు వద్ద భారీగా పోలీసుల మోహరించారు. టీడీపీ కార్యకర్తలు వచ్చే అవకాశం ఉండడంతో సివిల్ కోర్టు వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు. దాదాపు 200 మంది పోలీస్ సిబ్బందిని కోర్టు వద్ద మోహరించారు. ఇప్పటికే కోర్టు బయట ఆందోళన చేస్తున్న పలువురు టీడీపీ కార్యకర్తల్ని అదుపులోకి తీసుకున్నారు.



చంద్రబాబుని విజయవాడ కోర్టు 3వ అదనపు జిల్లా, ఏసీబీ ప్రత్యేక కోర్టు జడ్జి వద్ద హాజరు పర్చనున్నట్లు తెలుస్తోంది. ఏసీబీ న్యాయమూర్తి ముందు చంద్రబాబు తరపున ఇప్పటికే ఆయన కేసులు చూస్తున్న న్యాయవాది సిద్దార్థ్ లూథ్రా వాదనలు వినిపిస్తారని సమాచారం. ఈ మేరకు ఆయన ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ(గన్నవరం) చేరుకున్నారు. ఏపీ సీఐడీ, సిట్ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించనున్నారు.

ఇక స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం ప్రధాన సూత్రధారి అయిన చంద్రబాబును తమ రిమాండ్‌కు ఇవ్వాలని ఏపీ సీఐడీ కోరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# మహా మనిషి.. కాళోజీ జయంతి..

## – భాషా దినోత్సవంగా గుర్తింపు

వరంగల్,సెప్టెంబర్9:, తెలంగాణ భాషా దినోత్సవం.. ప్రజల మెదళ్లను సానబెట్టే అస్త్రంగానూ ప్రయోగించవచ్చని గుర్తించిన జనం కవి కాళోజీ నారాయణరావు. అందుకే ఆయన జయంతి సెప్టెంబర్ 9న. తెలంగాణ భాషా దినోత్సవంగా గుర్తించారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహిస్తున్నాం...తెలుగు భాష ఒక్కటైనా, మాండలికాలెన్నో. ఆంధ్రులు మాట్లాడే విధానానికి, తెలంగాణ ప్రజలు మాట్లాడే భాషకు మధ్య బోలెడు వ్యత్యాసం ఉంటుంది. తెలంగాణ యాస వినసొంపుగా ఉంటుంది. నిజాం పాలనలో ఉర్దూ ప్రాబల్యాన్ని తట్టుకొని మరీ తెలంగాణ ప్రాంతంలో తెలుగు నిలబడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటయ్యాక ఉర్దూ కలగలిసిన తెలంగాణ ప్రజల యాసను కొందరు గేలి చేశారు. దీన్ని తెలంగాణ కవులు తీవ్రంగా విమర్శించారు. అలాంటి వారిలో కాళోజీ నారాయణ రావు ఒకరు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన.. తెలుగు భాషపై, తెలంగాణ యాసపై ఎనలేని ప్రేమ కనబరిచారు.రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాస రాం రాజా కాళోజీ .. ప్రజాకవిగా సుప్రసిద్ధులు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి దాత. నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమరయోధుడు. కాళోజీ సంస్మరణార్థం తెలంగాణ ప్రభుత్వం ఆయన జన్మదినమైన సెప్టెంబర్–9 ని ' తెలంగాణ భాషాదినోత్సవం ' గా ప్రకటించింది. 1992లో పద్మవిభూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను సత్కరించింది.'ప్రజాకవి' అన్నది కాళోజీ రచనల విశిష్టతను, ఔన్నత్యాన్ని చాటుతుంది. ప్రజా సమస్యల పట్ల సమగ్ర దృష్టి.. న్యాయం, సత్యం కోసం నిరంతర పోరాటం వల్ల ఆయన జీవితంలోని ప్రతి దశలో ప్రజాదరణ పొందారు.అందరి గురించి ఆలోచించే వాడు ఒకే వ్యక్తికి అనుకూలంగా ఉండలేడు. ఆ అందరివాడిని ఓ వ్యక్తి తనకు అనుకూలంగా ఉండమని ఒత్తిడి చేస్తాడు.అందరివాడు ఒక చట్రంలో ఉండిపోడు. కినుక వహించి ఇక ఆ వ్యక్తి అందరివాడిని తన వాడు కాదని వదిలేస్తాడు. ఇలా అందరి వాడు ఎవరికీ చెందని వాడు అవుతాడు. ఇది కాళన్న స్వీయ అనుభవం కూడా అయి ఉండవచ్చు. ఎందుకంటే.. కాళన్న అందరివాడు మరి!.

# ఎన్నికల తరవాత జగన్ కూడా జైలుకే: కన్నా



అమరావతి,సెప్టెంబర్9 యువగళం పాదయాత్రతో నారా లోకేశ్, ప్రజాబలంతో చంద్రబాబు తమ ప్రభుత్వ పునాదులు కదుపుతున్నారన్న భయంతోనే జగన్ బరితెగించారని మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీ నారాయణ ధ్వజమెత్తారు. కన్నా మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా జగన్ ప్రవర్తన ఉంది. తనకు గిట్టని వాళ్లను జైళ్లకు పంపాలన్న తన కోరిక నెరవేర్చుకోవడానికి ప్రజల్ని, ప్రభుత్వ వ్యవస్థలను కూడా జగన్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కేసు విచారణలో ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు ఆది నుంచి పక్కదోవ పట్టించే విచారణెళి జరిపాయి. సీబీసీఐడీ, సీఐడీ వంటి విచారణాసంస్థలు సైకో ముఖ్యమంత్రి కనుసన్నల్లో నడుస్తున్నాయని ప్రజలకు అర్థమైంది. సైకో ముఖ్యమంత్రి చెప్పిందానికి తలాడించి, చట్టవిరుద్ధంగా పనిచేసే అధికారులంతా భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకుంటారు. జగన్ రెడ్డి పైశాచిక, వికృత చర్యలతో విసిగిపోయిన ప్రజలు ఆయనకు, వైసీపీ ప్రభుత్వానికి కర్రకాల్చి వాతపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. వచ్చే ఎన్నికల ఫలితాల తర్వాత జగన్ రెడ్డి నేరుగా జైలుకే.' అని కన్నా వ్యాఖ్యానించారు.

# మారుతి కార్లపై భారీ తగ్గింపు




ఫెస్టివ్ సీజన్ సందర్భంగా దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకి తన కార్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. సెప్టెంబర్ 2023లో మారుతీ సుజుకి కార్ లవర్స్ కోసం భారీ డిస్కౌంట్లు ప్రకటించింది.మారుతి పాపులర్ మోడల్స్? ఆల్టో కే10, %ూ%-ప్రెస్సో, వ్యాగన్ఆర్, ఈకో, సెలెరియో, స్విఫ్ట్, డిజైర్, బ్రెజ్జా, ఎర్టిగా వంటి పాపులర్ మోడల్స్ దాదాపు 60వేల దాకా తగ్గింపుతో అందుబాటులో ఉన్నాయి.ఈ ఏడాది ఆగస్టులో మంత్లీ సేల్స్ పరంగా టాప్ పొజిషన్‌లో నిలిచిన మారుతి, పండుగ సీజన్‌లో సేల్స్ మరింత పెంచుకోవడంపై ఫోకస్ చేసింది. ఈ నెలలో మారుతి సుజుకి మోడల్స్‌పై అందుబాటులో ఉన్న ఆఫర్‌లు ఇప్పుడు చూద్దాం. (
జీ20 సమ్మిట్: మెగా రైల్వే అండ్ షిప్పింగ్ ప్రాజెక్ట్‌పై ఉత్కంఠ
మారుతి సుజుకి స్విఫ్ట్
ఐకానిక్ కారు కొనుగోలుపై రూ.60,000 వరకు ప్రయోజనాలు లభ్యం. ఇందులో రూ.35,000 క్యాష్ డిస్కౌంట్, రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్ ఉన్నాయి. అదనంగా సెలక్టెడ్ ట్రిమ్‌లపై రూ.5,000 కార్పొరేట్ డిస్కౌంట్ లభిస్తుంది. (
బంగారం ధర దిగింది: కిలో వెండి ధర ఎలా ఉందంటే?మారుతి సుజుకి డిజైర్: రూ.10,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో అందుబాటులో ఉంది. కానీ ఎలాంటి నగదు ప్రయోజనాన్ని అందించలేదు. అలాగే ఎక్స్ఛేంజ్ బోనస్ పెట్రోల్ ట్రిమ్‌లకు మాత్రమే అనేది గమనించాలి. (సెలెరియో: కారుపై రూ.20,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ.40,000 క్యాష్ డిస్కౌంట్, రూ.4,000 కార్పొరేట్ బెనిఫిట్‌ను అందిస్తోంది.అలాగే మారుతి సుజుకి ఆల్టో %ఖ%10పై రూ.54,000 వరకు డిస్కౌంట్. ఇందులో బ్రాండ్ రూ.15,000 ఎక్స్ఛేంజ్ బోనస్‌తో కలిపి రూ.35,000 వరకు క్యాష్ బెనిఫిట్ లభ్యం.వ్యాగన్ఆర్: మారుతికి చెందిన మరో పాపులర్‌కారుపై రూ.20,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.35,000 వరకు క్యాష్ డిస్కౌంట్ అందిస్తుంది. అదనంగా రూ.4,000 కార్పొరేట్ బోనస్ డీల్ కూడా పొందవచ్చు. (

# చంద్రబాబు స్కాం స్టార్



తాడేపల్లి: స్కాం స్టార్‌గా చంద్రబాబు మారిపోయారంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీ మార్గాని భరత్ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉద్యోగాల పేరుతో యువతని దగా చేశారని, వారి పేరుతో రూ.372 కోట్లు దోచేశారని ఆయన మండిపడ్డారు.
సీమెన్స్‌తో ఒప్పందం అని చెప్పి, అనేక షెల్ కంపెనీల పేర్లతో డబ్బును మళ్లించారు. సత్యహరిశ్చంద్రుని తర్వాత నేనే అని చెప్పుకునే చంద్రబాబు భారీ స్కాంలకు పాల్పడ్డారు. అవినీతికి పాల్పడితే రోడ్డుపై ఉరి తీయమన్న చంద్రబాబు.. ఇప్పుడు ఏం మాట్లాడతారు?. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో యువతని కూడా మోసం చేశారు. ఇలాంటి మోసాలు చేసే వ్యక్తి సింహాసనం మీద ఎలా కూర్చుంటారు?" అని ఎంపీ మార్గాని ప్రశ్నించారు."తెలంగాణలో ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్నారు. పోలవరాన్ని ఎలాంటి టెండర్ లేకుండా నామినేషన్ మీద కాంట్రాక్టు ఇచ్చారు. ఫలితంగా వందల కోట్లు ముడుపుల రూపంలో దోచుకున్నారు. స్కిల్ కేసులో ఇప్పటికే షెల్ కంపెనీల ఓనర్లంతా చంద్రబాబుకే డబ్బు చెల్లించినట్టు చెప్పారు. ఇక చంద్రబాబుకు నూకలు చెల్లాయి. విభజన తర్వాత రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి భారీగా స్కాంలు చేశారు. రాజధాని పేరుతో అమరావతిలో స్కాం చేశారు. ఈ కేసులో ఉన్న ఇద్దరు నిందితులు పారిపోయారు. ఇంటర్ పోల్ సహాయంతో వారిని కూడా అరెస్టు చేస్తాం. రాత్రికి రాత్రే చంద్రబాబు పరార్ కావాలని చూశారు. సీఐడీ వాళ్లు చాకచక్యంగా వ్యవహరించి అరెస్టు చేశారు" అని మార్గాని భరత్ పేర్కొన్నారు.
:
ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకు బాబుగారి ప్లాన్!
"స్కిల్ స్కాంలో వచ్చిన ముడుపుల్లో పవన్‌కి కూడా వాటాలు అందే ఉంటాయి. అందుకే చంద్రబాబు మీద తెగ ప్రేమ చూపుతున్నారు. అమరావతి కేసులు, ఫైబర్ నెట్ కేసులో కూడా విచారణ త్వరగా చేయాలి. స్కాంలు చేసిన వారిని చూస్తూ ఊరుకోవాలా?. చంద్రబాబును అరెస్టు చేస్తే టీడీపీ వారు బలవంతంగా షాపులు మూయిస్తున్నారు. షాపు ఓనర్లను చెంపమీద కొడుతూ షాపులు మూయించటం సోషల్ మీడియాలో చూశాం. ఇలాంటి రౌడీయిజం చేస్తామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. లోకేష్ పాత్ర ఉందని తేలితే ఆయన్ని కూడా అరెస్టు చేస్తారు.


# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

## కాళోజీ అవార్డు కవి జయరాజుకు అందచేత

హైదరాబాద్,సెప్టెంబర్9 ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు, కవి కాళోజీ నారాయణ రావు అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం రవీంద్రభారతిలో నిర్వహించిన కాళోజీ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుడిగా, ప్రజా కవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా పని చేశారని చెప్పారు. 1992లో భారతదేశ అత్యున్నత పద్మ విభూషణ్ పురస్కారాన్ని పొందారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం సెప్టెంబర్ 9 వ తేదీన కాళోజీ జయంతని అధికార భాషా దినోత్సవంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటూ గౌరవిస్తుందని పేర్కొన్నారు. కొందరు మరణించినా ప్రజల మనస్సులో
ఎల్లప్పుడూ జీవించే వారు కొందరే ఉంటారని, అందులో కాళోజీ నారాయణ రావు ఒకరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ స్మారక అవార్డు కు ఎంపికైన కవి జయరాజ్‌ను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెవి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ సరికాదు

## అరెస్టును ఖండించిన పురంధేశ్వరి



అమరావతి,సెప్టెంబర్9 టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును బిజెపి ఖండించింది. సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు పెట్టకుండా అరెస్టు ఎలా చేస్తారని బిజెపి ఎపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరణ తీసుకోకుండా, విధానాలు అనుసరించకుండా అరెస్టు సరికాదని ఆమె దుయ్యబట్టారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు నాయుడు పాత్ర ఉందని ఆయనను నంద్యాలలో సిఐడి అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేయడాన్ని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రంగా ఖండించారు. ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేదని, అయినా ఆయనను అరెస్ట్ చేయడం అన్యాయమని చెప్పారు. ఆయనను సరైన నోటీసు లేకుండా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వివరణ తీసుకోకుండా, విధానాలను అనుసరించకుండా అరెస్ట్ చేయడాన్ని గట్టిగా ప్రశ్నించారు. ఆయనను అరెస్ట్ చేయడం సరికాదన్నారు.

# పాలన కోసమే పంచాయితీరాజ్ ప్రక్షాళన

## – మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెల్లడి

## – కాళోజీ డాక్యుమెంటరీ దర్శకుడికి అభినందన

హైదరాబాద్,,సెప్టెంబర్9: తెలంగాణ రాష్ట్రం వచ్చాకే సీఎం కేసీఆర్ నేతృత్వంలో పంచాయతీ రాజ్ శాఖను ప్రక్షాళన చేశామని ఆశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఖైరతాబాద్, ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన పీఆర్ డివిజనల్ కార్యాలయాలను మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా 87 కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేయగా సీఈ, సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాలలో నేడు సంబంధిత అధికారులు బాధ్యతలు తీసుకు న్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 237 ఇంజనీరింగ్ కార్యాలయాలు ఉండగా మిషన్ భగీరథతో పాటు ఇతర కార్యక్రమాల ద్వారా పంచాయతీరాజ్ కార్యకలాపాలు విస్తరించడంతో కొత్త కార్యాలయం ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారన్నారు. సీఎం కసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగా నాలుగు చీఫ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, 12 కొత్త సర్కిల్, 11 డివిజన్లు, 60 కొత్త సబ్ డివిజన్లు, 4 రోజుల్లో అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే కొత్త కార్యాలయాల కోసం కింది స్థాయి అధికారులకు పదోన్నతులు కల్పించామని చెప్పారు.
దీంతో ఏఈ స్థాయితో పాటు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మొత్తం 740 ఖాళీ అయ్యాయి అన్నారు. త్వరలోనే వీటిని భర్తీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, చీఫ్ ఇంజనీర్ సంజీవ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ప్రజా కవి కాళోజీపై ప్రభాకర్ జైని నిర్మించిన కాళోజీ డాక్యుమెంటరీ అద్భుతంగా ఉందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా వరంగల్‌కు చెందిన సినీ దర్శకుడు ప్రభాకర్ జైని నిర్మించిన ప్రజాకవి కాళోజీ డాక్యుమెంటరీని మంత్రి ఎర్రబెల్లి.. మంత్రుల నివాసంలో ఆవిష్కరించి, తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాళోజీ ప్రజా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అన్నారు. కాళోజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని చెప్పారు. డాక్యుమెంటరీ తీసిన ప్రభాకర్ జైనీని మంత్రి అభినందించారు.

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం


## మాజీ ఎంపి సిఎం రమేశ్ ఆగ్రహం



అమరావతి,సెప్టెంబర్9 ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని సీఐడీ పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేయడాన్ని బీజేపీ ఎంపీ డాక్టర్ సీఎం రమేశ్ తీవ్రంగా ఖండించారు. ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడంలో పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికే అవమానకరంగా ఉందన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, విచారణ చేయకుండా, నోటీసులు ఇవ్వకుండా, అర్ధరాత్రి ఓ ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం కేవలం కక్ష సాధింపు మాత్రమేనని ఆరోపించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గతంలో అరెస్ట్ చేయడానికి ముందు అనేకసార్లు విచారించి, నోటీసులు ఇచ్చి, అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. ఎందుకు అరెస్ట్ చేస్తున్నదీ చెప్పకుండా జగన్‌ను అరెస్ట్ చేయలేదన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి కక్ష సాధింపులకు స్థానం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలను మానుకోవాలన్నారు. పోలీసుల తీరును ఖండిస్తున్నానని తెలిపారు.

# చంద్రబాబు అరెస్ట్ దారుణం


## అరెస్ట్ ఈరు అభ్యంతరకరం: సిపిఎం



విజయవాడ,సెప్టెంబర్9: టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అర్ధరాత్రి నంద్యాలలో ఆయన వసతిపై దాడి చేసి, జనాన్ని భయభ్రాంతులకు గురిచేసి, తెల్లవారుజామున అరెస్టు చేయటం బాధాకరమన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు జిల్లా పర్యటనలో భాగంగా నంద్యాలలో ఉన్నప్పుడు అరెస్టు చేసిన తీరు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. చంద్రబాబును తక్షణమే విడిచిపెట్టి స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లో జరిగిన అవినీతి ఆరోపణలపై నిష్పక్షపాతంగా, చట్టబద్దంగా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చందద్రాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళనకు దిగిన టిడిపి కార్యకర్తలను రాష్ట్రవ్యాపితంగా గృహ నిర్బంధం చేయడం, ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, ఆయన కుమారుడు లోకేష్‌ను అనుమతించకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. చంద్రబాబుతోపాటు వివిధ ప్రాంతాల్లో అరెస్టు చేసిన వారందరినీ తక్షణమే విడుదల చేయాలన్నారు.

# బైడెన్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్9 జీ-20 సమావేశాల కోసం భారత్ వచ్చిన అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో.. ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. %+%-20కి భారత్ సారథ్య, అణు ఇంధన రంగంలో సహకారం, 6%+%, కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతికతలు, అంతర్జాతీయ బ్యాంకుల పునర్నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. చంద్రయాన్-3, ఆదిత్య మిషన్ విజయాన్ని అభినందించిన బైడెన్.. భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇస్తామని వెల్లడించారు. ప్రపంచ శ్రేయస్సు కోస భారత్ - అమెరికా బంధం కొనసాగుతుందని మోదీ స్పష్టంచేశారు. జీ20 కూటమి శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు తొలిసారి భారత్ వచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో.. దిల్లీ లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని తన నివాసంలో ద్వైపాక్షిక చర్చలు జరిపారు ప్రధాని మోదీ. బైడెన్‌న తన నివాసానికి స్వాగతం పలకడం ఎంతో ఆనందదాయకమన్న ప్రధాని మోదీ.. అత్యంత ఫలప్రదంగా భేటీ జరిగిందని తెలిపారు. రెండు దేశాల మధ్య ఆర్థిక, ప్రజా సంబంధాలను మున్ముందుకు తీసుకువెళ్లేలా.. అనేక అంశాలు చర్చకు వచ్చాయని పేర్కొన్నారు. దాదాపు 50 నిమిషాలసేపు సాగిన భేటీ అనంతరం నేతల సంయుక్త ప్రకటన విడుదలైంది. జీ20కి భారత్ సారథ్యం, అణు ఇంధన రంగ సహకారం, 6%+%, కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతికతలు, అంతర్జాతీయ బ్యాంకుల పునర్నిర్మాణం వంటి అంశాలు... వీరి మధ్య చర్చకు వచ్చాయి. తమ దేశానికి చెందిన జనరల్ ఆటోమిక్స్ నుంచి %హీ-9దీ% రకం డ్రోన్లు 31 కొనుగోలు చేసేందుకు.. భారత రక్షణ శాఖ లేఖ అందజేయడాన్ని బైడెన్ స్వాగతించారు. సాంకేతికత బదలాయింపు ద్వారా %+.జు.ఖీ%-414 జెట్ ఇంజిన్లను %+జు% ఏరోస్పేస్? హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంయుక్తంగా ఉత్పత్తి చేయాలన్న వాణిజ్య ఒప్పందాన్న వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి కట్టుబడి ఉన్నట్లు ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. %+%-20 కూటమి ముఖ్యమైన ఫలితాలను ఇవ్వడంలో భారత్ సారథ్యం దోహదపడుతోందని బైడెన్ ప్రశంసించారు. ఉమ్మడి లక్ష్యాల పురోగతిక శిఖరాగ్ర సదస్సు ఫలితాలు ఆలంబనగా నిలుస్తాయని మోదీ, బైడెన్ ఆశాభావం వెలిబుచ్చారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత, సమ్మిళిత, దాపరిక రహిత కార్యకలాపాల్లో క్వాడ్ కూటమికి ఉండే ప్రాధాన్యాన్ని వారు గుర్తుచేశారు. 2024లో భారత్ ఆతిథ్యం ఇవ్వబోయే క్వాడ్ సదస్సుకు బైడెన్‌ను మోదీ ఆహ్వానించారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, మానవహక్కులు, బహుళత్వం, ప్రజలందరికీ సమానావకాశాలు వంటివి రెండు దేశాల సంబంధాలను విజయవంతం చేస్తాయని నేతలిద్దరూ పేర్కొన్నారు. 2028-29లో ఐరాస భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం మద్దతు ఇస్తామని బైడెన్ ప్రకటించారు. ఇటీవల చంద్రయాన్-3, ఆదిత్య-%ూ%1 సోలార్ మిషన్‌లు విజయవంతమైనందుకు మోదీని అభినందించారు బైడెన్. ఇస్రో, నాసా మధ్య భాగస్వామ్యం బలోపేతమవుతుందని నేతలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. గ్రహ శకలాల నుంచి భూగోళాన్ని, అంతరిక్ష ఆస్తులను పరిరక్షించుకోవడంలో సమన్వయాన్ని పెంచుకోనున్నట్లు సంయుక్త ప్రకటన తెలిపింది. అమెరికా నేషనల్ సైన్స్ ఫౌండేషన్?, భారత బయోటెక్నాలజీ విభాగం మధ్య బయోటెక్నాలజీ, బయో మ్యానుఫ్యాక్చరింగ్ ఆవిష్కరణల్లో సహకారానికి ఒప్పందం కుదిరింది. శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనలో కలిసి పనిచేసేందుకు.. ఉన్నత విద్యాసంస్థల మధ్య ఒప్పందాలు కుదరడాన్ని నేతలు ఆహ్వానించారు. ద్వైపాక్షిక చర్చల సందర్భంగా బైడెన్‌కు మోదీ విందు ఇచ్చారు. సదస్సులో పాల్గొనేందుకు భారత్?కు వచ్చిన బ్రిటన్? ప్రధాని రిషి సునాక్?తో ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారంతో పాటు వాణిజ్య సంబంధాలపై వీరు చర్చించారు. నాక్?తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన తర్వాత ప్రధాని మోదీ ఎక్స్(ట్విట్టర్?)లో ఫొటోలను పోస్ట్ చేశారు. “జీ20 సదస్సు సందర్భంగా దిల్లీకి వచ్చిన బ్రిటన్? ప్రధాని రిషి సునాక్?ను కలవడం చాలా గొప్ప విషయం. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పెంచేందుకు మేం చర్చించాం. సంపన్నమైన ప్రపంచం కోసం భారత్?, బ్రిటన్? నిరంతరం కృషి చేస్తాయి” అని ట్వీట్? చేశారు. జపాన్? ప్రధాని ఫుమియో కిషిదాతో కూడా ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. కనెక్టివిటీ, వాణిజ్యంతో పాటు ఇతర రంగాల్లో సహకారం పెంపొందించుకోవడానికి భారత్, జపాన్ ఆసక్తిగా ఉన్నాయని మోదీ తెలిపారు. “జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాతో ఫలప్రదమైన చర్చ జరిగింది. భారత జీ20 అధ్యక్షత, జపాన్? జీ7 ప్రెసిడెన్సీతోపాటు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించాం” అని మోదీ ట్వీట్? చేశారు. జీ20 సదస్సు మధ్యలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా కొంతసేపు ముచ్చటించారు.



# రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూడండి

**అడిగినంత యూరియాను అందుబాటులో ఉంచాలి**


**సీఎం కేసీఆర్?కు రేవంత్? రెడ్డి బహిరంగ లేఖ**

హైదరాబాద్,సెప్టెంబర్9 రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చూడాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. యూరియా కొరత లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులతు బాధ్యతలు అప్పగించాలి తెలిపారు. ఈ మేరకు ఆయన సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు. రైతులు అడిగినంత యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి తెలంగాణలో రైతులు వాడే ఎరువులను వందకు వంద శాతం ఉచితంగా సరఫరా చేస్తామని 2017 ఏప్రిల్ 13న ప్రగతి భవన్ సాక్షిగా సీఎం కేసీఆర్?.. రైతులకు ఇచ్చిన మాటకు దిక్కు లేకుండా పోయిందని అన్నారు. ఆరు నూరు అవుతుందేమో కానీ కేసీఆర్ మాట మీద నిలబడడం జరగదని మరోసారి నిరూపితమైందని రేవంత్? రెడ్డి లేఖలో ధ్వజమెత్తారు. ఉచిత ఎరువులు అని రైతుల చెవిలో సీఎం పెట్టిన గులాబీ పూలు అలాగే ఉన్నాయని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎరువులు దొరక్క రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కోఆపరేటివ్ సొసైటీలు, వ్యవసాయ సహకార సంఘం ఆఫీసుల వద్ద ఉదయం నుంచే రైతులు యూరియా కోసం బారులు తీరుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా ఉందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి తెలిపారు. మంత్రి జగదీశ్ రెడ్డి సొంత జిల్లా, రాష్ట్రంలో సాగుకు కీలకమైన సాగర్ ఆయకట్టు ప్రాంతాలైన సూర్యాపేట, కోదాడ, హుజుర్? నగర్ నియోజకవర్గాల పరిధిలోని రైతులు యూరియా కోసం తిప్పలు పడుతున్నారని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రం, నేరేడుచర్ల మండలం కల్లూరు, మేడారం, దాసారం, ఎల్లారం, నాగార్జునసాగర్ పరిధిలోని హాలియా ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాంలు, ప్రైవేట్ షాపుల వద్ద అన్నదాతలు పడిగాపులు కాస్తున్న దృశ్యాలు నిత్యకృత్యంగా మారాయని ఆవేదన చెందారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారని రేవంత్? రెడ్డి చెప్పారు. సీఎం సొంత జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గంలోని తొగుట మండలంలోని రైతులు యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. వారం రోజుల పాటు తిరిగినా దొరకడం లేదని వాపోతున్నారని బహిరంగ లేఖలో రేవంత్ పేర్కొన్నారు. నిపుణుల సూచనలు పట్టించుకోకుండావారి ఇష్టారాజ్యంగా సాగిస్తున్న పాలన కారణంగా అన్నదాతలు సంక్షోభంలో చిక్కుకున్నారని సీఎంనుద్దేశించి అన్నారు.

ఇప్పటికైనా ఓట్లు, సీట్లు అంటూ రాజకీయాలు చేయడం మాని రైతులు పడుతున్న గోసను తీర్చేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి కోరారు. తక్షణమే అధికారులను అదేశించి యూరియా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కలెక్టర్ల పర్యవేక్షణలో యూరియా రైతులకు సకాలంలో అందేలా చూడాల్సిన బాధ్యత సీఎంపైన ఉందని.. రాష్ట్రంలోని రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కార్యాచరణకు దిగుతుందని హెచ్చరిస్తున్నట్లు సీఎం కేసీఆర్?కు రాసిన బహిరంగ లేఖలో తెలిపారు.

# దిల్లీ డిక్లరేషన్‌పై అంగీకారానికి వచ్చిన సభ్యదేశాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్9: న్యూదిల్లీ భారత్ మండపంలోని జరుగుతున్న జీ20 సదస్సు లో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకొంది. న్యూదిల్లీ డిక్లరేషన్‌కు సభ్యదేశాలు మొత్తం ఏకతాటిపైకి వచ్చాయని ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ మేరకు ఆయన ప్రతిపాదన చేయగా.. సభ్యదేశాల అధినేతలు ఆమోదం తెలిపారు. డిక్లరేషన్ కోసం శ్రమించిన మంత్రులు, షెర్పాలు, అధికారులను ప్రధాని అభినందించారు. దీంతో ఇప్పటి వరకు డిక్లరేషన్‌పై ఆదివారం మధ్యాహ్నం దాకా ఏకాభిప్రాయానికి రావడం కష్టమని.. ఎటువంటి డిక్లరేషన్ లేకుండానే సదస్సు ముగిసే అవకాశాలున్నాయన్న ఊహాగానాలు తేలిపోయాయి. మధ్యాహ్నం సదస్సులో ‘వన్ ఫ్యామిలీ’ సమావేశం మొదలైంది. శుక్రవారం నుంచి డిక్లరేషన్‌పై జీ20 దేశాల అధికార ప్రతినిధుల (షెర్పాల) సమావేశం సుదీర్ఘంగా సాగింది. ఇందులో ఉక్రెయిన్, వాతావరణ అంశాలపై ఏకాభిప్రాయం మాటెలా ఉన్నా మిగిలిన విషయాల్లో ఒక అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఈ విషయాన్ని భారత్ అధికార ప్రతినిధి అమితాబ్ కాంత్ ధ్రువీకరించారు. జీ20 సదస్సు సైడ్‌లైన్స్‌లో భాగంగా ప్రధాని మోదీ అగ్రదేశాధినేతలతో భేటీలు కొనసాగిస్తున్నారు. నేడు తొలి సెషన్ వన్‌ఎర్త్‌లో భాగంగా జరిగిన చర్చలు నిర్మాణాత్మంగా జరిగాయి. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ట్విటర్‌లో వెల్లడించారు. ఇక ఈ సెషన్ సైడ్‌లైన్స్‌లో భాగంగా ప్రధాని మోదీ, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వ్యాపార బంధం బలోపేతం, భారత్‌లో పెట్టుబడులను ప్రోత్సహించడం వంటి అంశాలపై మాట్లాడుకొన్నారు. సుసంపన్న, సుస్థిర ప్రపంచం కోసం కలిసి భవిష్యత్తులో కూడా పనిచేయడం కొనసాగించాలని నిర్ణయించారు. భారత్‌తో కీలకమైన వాణిజ్య ఒప్పందంపై గత కొన్నేళ్లుగా బ్రిటన్ చర్చలు జరుపుతోంది. ఈ ఒప్పందం విషయంలో వీసాలు, వైన్‌పై పన్ను వంటి కొన్ని అంశాల్లో చిక్కుముడులు పడ్డాయి. ఇక జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాతో కూడా ప్రధాని ద్వైపాక్షిక చర్చలను జరిపారు. ఈ సందర్భంగా వాణిజ్యం ఇతర రంగాల్లో సహకరించుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. న్యూదిల్లీ జీ20 అత్యంత ప్రతిష్ఠాత్మకమైందని భారత్ షెర్పా అమితాబ్ కాంత్ ఎక్స్ (ట్విటర్)లో వెల్లడించారు. ఈ జీ20లో మొత్తం 112 అంశాలపై సభ్యదేశాలు మొత్తం సానుకూలంగా స్పందించాయని పేర్కొన్నారు. 39 అనుబంధ పత్రాలు, 73 అంశాల్లో ఫలితాలను సాధించామని వివరించారు. 2017 నుంచి చూస్తే ఇప్పటి వరకు అత్యంత విజయవంతమైన జీ20 సదస్సు ఇదే అని ఆయన తెలిపారు. గతేడాది బాలిలో జరిగిన సదస్సు కంటే దాదాపు రెట్టింపు అంశాలపై ఏకాభిప్రాయం సాధించినట్లు వెల్లడించారు.



దిల్లీ డిక్లరేషన్‌లో అభివృద్ధి, ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితులపై సభ్యుల నుంచి 100శాతం ఏకాభిప్రాయం సాధించామని అమితాబ్ కాంత్ పేర్కొన్నారు. కొత్త జియోపొలిటికల్ పేరాలు పుడమి, ప్రజలు, శాంతి, సుసంపన్నత వంటి అంశాలపై శక్తిమంతమైన పిలుపును ఇస్తాయన్నారు. ఇక దిల్లీ డిక్లరేషన్‌లో ముఖ్యంగా బలమైన, సుస్థిర, సమతౌల్య, సమ్మిళత అభివృద్ధి, స్థిరమైన అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిపెట్టామన్నారు.

# పాలనా సౌలభ్యం కోసం కొత్త పంచాయతీల ఏర్పాటు

వికారాబాద్,సెప్టెంబర్9రాష్ట్ర పాలనా సౌలభ్యం కోసం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారికే దక్కుతుందని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు. పంచాయతీల ఏర్పాటుతో పాటు కార్యనిర్వాక ఉద్యోగుల నియామకం కోసం కొత్తగా 9 వేలకు పైన పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేశామని మంత్రి తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న 5 వేల 721 మంది పంచాయతీ కార్యదర్శులలో నేడు 5 వేల 38 మందికి పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలు మంత్రి ప్రదానం చేశారు. 9355 పంచాయతీ సెక్రెటరీ పోస్టుల భర్తీ చేశామని మంత్రి పేర్కొన్నారు.జిల్లాకు నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ శాఖ ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయంను శనివారం ఉదయం మంత్రి ప్రారంభించారు. సమీకృత కలెక్టర్ కార్యాలయంలో శిక్షణకాలం పూర్తి చేసుకున్న 309 మంది పంచాయతీ సెక్రెటరీలకు పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలను మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రదానం చేశారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజీత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, యాదయ్య, మహేష్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభ్రత పటేల్, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ చైర్పర్సన్ మంజుల తదితరులు పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లాలో 429 మందిలో 309 మంది జేపీఎస్ లకు పూర్తి కాలపు ప్రభుత్వ



ఉద్యోగులుగా నియామక పత్రాలు మంత్రి అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏుధి నిర్వహణలో ప్రభుత్వం నిర్ధేశిరచిన లక్ష్యాలను నెరవేర్చే విధంగా పంచాయతీ కార్యదర్శులు ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

# బ్రెజిల్‌లో భారీతుపాన్..

## తుపాన్ ప్రభావంతో కుండపోత వర్షం, వరదలు

## 41 మంది మృతి, 50 మంది అదృశ్యం



బ్రెజిల్,సెప్టెంబర్9: బ్రెజిల్ దేశంలో భారీ తుపాన్ సంభవించింది. బ్రెజిల్ దేశంలోని దక్షిణ ప్రాంతంలో తుపాన్ ప్రభావంతో కుండపోత వర్షం, వరదలు సంభవించాయి. విధ్వంసక తుపాను తర్వాత బ్రెజిల్ రెస్క్యూ వర్కర్లు గల్లంతైన 50 మంది వ్యక్తుల కోసం వెతుకుతున్నారు. కొండలపై అక్రమంగా నిర్మించిన భవనాలు ప్రాణాంతకంగా మారాయని నిపుణులు చెబుతున్నారు. ఈ భారీ విపత్తు వల్ల 41 మంది మరణించారు. వరదల ధాటి వలల 223 మంది గాయపడ్డారు. వరద ముంపు ప్రాంతంలో 11వేలమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 12 హెలికాప్టర్లు, 1000 మంది రెస్క్యూ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. తుపాన్ ప్రభావం వల్ల రెండు వంతెనలు, పలు రోడ్లు ధ్వంసం అయ్యాయి. 8 సైనిక విమానాలు, వందలాది మంది సైనికులు కూడా సెర్చ్ అండ్ రెస్క్యూలో పాల్గొంటున్నారు. తుపాన్ బాధితులు 20వేలమందికి ఆహారం, ఔషధాలను అందించారు. బ్రెజిల్ దేశంలో తుపాన్ విపత్తు వల్ల అత్యవసర పరిస్థితిని ప్రకటించామని అల్క్ మిన్ బ్రెసిలియాలో ప్రకటించారు. తుపాన్ వల్ల ఇళ్లు దెబ్బతినడంతో బాధితులకు ఆర్థిక సాయం అందించారు. వాతావరణ మార్పుల వల్ల బ్రెజిల్ దేశంలో తరచూ తుపాన్లు వస్తున్నాయని చెబుతున్నారు.

# పదికి పది గెలిచి కేసీఆర్ కు గిఫ్టుగా ఇవ్వాలి

**మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



హైదరాబాద్,సెప్టెంబర్9: పినపాక నియోజకవర్గ ప్రజలకు బుల్లెట్ లాంటి ఎమ్మెల్యే ఉన్నాడని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. వేరొక ఎమ్మెల్యే ఉంటే ఈ నియోజకవర్గానికి ఇన్నిసార్లు వచ్చే వాడిని కాదన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో ఐదు సంవత్సరాల కాలంలో ఇన్ని కోట్ల నిధులు తీసుకొచ్చిన మొనగాడు ఎవరైనా ఉన్నారా అది కేవలం రేగా కాంతా రావుకు మాత్రమే సాధ్యం అన్నారు. ఈ మేరకు శనివారం పువ్వాడ అజయ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో మీడియాతో మాట్లాడారు. 70 రోజులు కష్టపడితే అధికారం మనదే అవుతుందని తెలిపారు. ఓట్ల కోసం వస్తున్న కాంగ్రెస్ వాళ్లు కరోనా సమయంలో కాకరకాయ అయినా పంచిపెట్టారా అని అడిగారు. ఏజెన్సీ ఏరియాను ఏ రుగ్మతలైతే బాధ పెట్టాయో వాటిని దూరం చేశామని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు తాము ప్రజల్లో ఉంటే ఇప్పుడు బయటికి వచ్చి మాట్లాడే నాయకులు ఎక్కడ ఉన్నారో చెప్పాలన్నారు. గడిచిన రెండు దఫాల ఎన్నికలు జరిగితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటు మాత్రమే గెలిచింది కానీ అభివృద్ధి మాత్రం ఆగలేదన్నారు. అందుకు భిన్నంగా మూడోసారి పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలిచి కేసీఆర్ కు గిఫ్టుగా ఇవ్వాలన్నారు.

# తెలంగాణ, ఛత్తీస్‌గఢ్‌లో 8 చోట్ల ఎన్ఐఏ అధికారుల సోదాలు

హైదరాబాద్,సెప్టెంబర్9 దర్యాప్తులో భాగంగా తెలంగాణా, ఛత్తీస్‌గఢ్?లో కలిపి మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు చేశారు. కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ప్రస్తుతం నిపుణులు విశ్లేషిస్తున్నారు. మావోయిస్టులకు అయుధాలు, సామాగ్రిని సరఫరా చేస్తురన్న అభియోగంపై దర్యాప్తు చేస్తున్నారు. గతంలో పట్టుబడిన ముగ్గురి ప్రాథమిక విచారణ లో పీపుల్స్ వార్ పేరుతో మావోయిస్టు కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలపారు. దేశవాళీ తుపాకులను తయారు చేసి వాటిని మావోయిస్టులకు పంపుతున్నారని పేర్కొన్నారు. నూతన సాంకేతికతను ఉపయోగంచి సీపీఐ మావోయిస్టు పార్టీ యువకులను రిక్రూట్?మెంట్ చెసినట్లు ఎన్ఐఏ పేర్కొంది. అధిక కాలం పాటు భారత ప్రభుత్వాన్ని కూలదోయాలనే ఉద్దేశంతో వివిధ రకాల చట్టవ్యతిరేక కార్యకలాపాలకు వామపక్ష తీవ్రవాద సంస్థ సీపీఐ (మావోయిస్ట్) పాల్పడుతున్నదని ఎన్?ఐఏ తెలిపింది. ఈ సంస్థకి లాజిస్టిక్ మద్దతును అందించడంలో నిందితుడి ప్రమేయాన్ని తెలుసుకునేందుకు.. స్వాధీనం చేసుకున్న పరికరాలు, పత్రాలు ఉపయోగపడతాయని.. వాటని వివరణాత్మక పరిశీలన జరుగుతోందని ఎన్?ఐఏ ప్రకటించింది. నిషిద్ధ సంస్థకు భారతదేశ వ్యతిరేక ఎజెండాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిందితులు ప్రాథమికంగా ముడిసరుకును అందించారని పేర్కొంది. ఈ సంస్థ ఇటీవలి కాలంలో, వివిధ రాష్ట్రాల్లో తన హింసాత్మక ఉగ్రవాద కార్యకలాపాలను నిర్వహించేందుకు ఆధునిక సాధనాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ప్రారంభించిందని వెల్లడించింది. ఇతర భద్రతా సంస్థలతో పనిచేస్తున్న స్థానిక పోలీసులు జూన్? నెలలో పేలుడు పదార్థాలు తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్? చేశారు. దేశంలో అంతర్?రాష్ట్ర భద్రతా పరమైన అంశాల దృష్ట్యా ఈ కేసును ఎన్?ఐఏకి బదిలీ చేశారు. అప్పటి నుంచి ఎన్?ఐఏ అధికారులు దర్యాప్తు కొనసాగించారు.

# పాక్ ఆక్రమిత కశ్మీరులో భారత్ వాంటెడ్ టెర్రరిస్ట్ హతం

న్యూఢిల్లీ,సెప్టెంబర్9 పాక్ ఆక్రమిత కశ్మీరులో భారత్ వాంటెడ్ ఉగ్రవాదిని గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. నిషేధిత లష్కరే తోయిబాకు అనుబంధంగా పనిచేస్తున్న టాప్ టెర్రరిస్ట్ కమాండర్ రియాజ్ అహ్మద్ అలియాస్ అబూ ఖాసిం హత్యకు గురయ్యారు. హతమైన ఉగ్రవాది లష్కరే తోయిబా చీఫ్ కమాండర్‌కు అత్యంత సన్నిహితుడు. రియాజ్ అహ్మద్ జనవరి 1వతేదీన జరిగిన ధంగ్రీ ఉగ్రదాడి వెనుక ప్రధాన కుట్రదారుల్లో ఒకడు. రాజౌరీ జిల్లా ధంగ్రీ గ్రామంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో ఏడుగురు మరణించగా, 13 మంది గాయపడ్డారు. జమ్మూ ప్రాంతానికి చెందిన అహ్మద్ 1999లో సరిహద్దుల వెంబడి పరార్ అయ్యాడు. తెల్లవారుజామున ప్రార్థనల సమయంలో రావలకోట్ ప్రాంతంలోని అల్-ఖుదుస్ మసీదులో గుర్తు తెలియని ముష్కరులు అహ్మద్‌ను కాల్చి చంపారని సమాచారం. అహ్మద్ ఎక్కువగా మురిద్కేలోని లష్కరే తోయిబా బేస్ క్యాంప్ నుంచి పనిచేస్తున్నాడు. ఇటీవల రావలకోట్‌కు మారాడు.

# చంద్రబాబు గారి అరెస్ట్ వైసిపిదుర్మార్గపు చర్య

## ౧- టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



గుంటూరు :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని సిఐడి పోలీసులు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ1 గా ఉన్నారంటూ.. నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడం వైసిపి ప్రభుత్వపు దుర్మార్గపు చర్యని మేడా రామకృష్ణ పేర్కొన్నారు..చంద్రబాబు అరెస్ట్ కోసం అర్ధరాత్రి నుంచి హైడ్రామా నడిపారు - సీఐడీ ఐవో చేయాల్సిన పనిని రఘురామిరెడ్డి దగ్గరుండి మరీ చేయాల్సిన అవసరం ఏమిటి? - జగన్ రెడ్డి ఆదేశాలతో ఆయన మెప్పుకోసమే రఘురామిరెడ్డి పరిధిదాటి వ్యవహరించారు - ఎప్పుడో 2021 డిసెంబర్లో స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ పై కేసు నమోదు చేస్తే, 20 నెలలవరకు ఈ ప్రభుత్వం ఎందుకు ఛార్జ్ షీట్ నమోదు చేయలేదు? - స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ కేసులో పేర్కొన్న అంశాలన్నీ ఫ్యాబ్రికేటెడ్ మెటీరియల్ తో వేసినవేనని హైకోర్టు స్పష్టంగా నిందితులకు బెయిల్ మంజూరు చేసింది - నాలుగునెలల్లో అధికారం కోల్పోతున్నానన్న అక్కసుతోనే జగన్ ఇలాంటి ప్రజావ్యతిరేక చర్యలకు శ్రీకారం చుట్టాడు.ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగున్నారేళ్లుగా ప్రజాస్వామాన్ని కొంచెం కొంచెంగా చంపుతూ నేడు పూర్తి స్థాయిలో చెంపేశారని చెప్పారు. కేవలం చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేయటం తో ప్రజాస్వామ్యం చనిపోయేందని నేను చేపట్లేదని వ్యక్తి తప్పు చేసినప్పుడు అరెస్ట్ చేయొచ్చని పేర్కొన్నారు. చట్టానికి చంద్రబాబు నాయుడు, నేనో , మరొకరో అతీతుడిని కాదనన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కంపెనీ నుంచి కొంత నగదు బదలాయింపు జరిగిందని 2021 కట్టిన ఏఫీఐఆర్ 2023 లో రాజకీయ కక్ష తో కోర్టు కు వెళ్ళటానికి కూడా వీలు లేకుండా శుక్రవారం అర్ధరాత్రి, తెల్లవారు జామున అరెస్టు చేయటం ఏంటని ప్రశ్నించారు. ఆయన తప్పు చేశాడని అనుకుంటే నోటీస్ ఇవ్వచ్చు విచారణకు రావాలని పిలవచ్చు మాట్లాడవచ్చు అని చెప్పారు. అర్ధరాత్రి, అపరాత్రి అరెస్టు చేయొద్దని సుప్రీంకోర్టు ఎన్నో కేసుల్లో చెప్పినప్పటికీ 14 ఏళ్ళు ముఖ్యమంత్రి 40 సంవత్సరాల రాజకీయం 75 సంవత్సరాల వయసున్న వ్యక్తిని ఆ విధంగా భయానక పరిస్థితుల్లో అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదన్నారు. 2024 ఎన్నికలలో విపక్ష పార్టీలు ఏకం కాకుండా అడ్డుకునేందుకు మాత్రమే అధికార పార్టీ ఇటువంటి కుట్రలకు తెర తీసిందని ధ్వజమెత్తారు. ఇటువంటి అప్రజాస్వామిక అరెస్ట్ లు పార్టీలకు అతీతంగా ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఖండించాలని మేడా రామకృష్ణ పిలుపునిచ్చారు.

# పట్టాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకోవాలి. ఎంపీ, ఎమ్మెల్యే,





నంద్యాల నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్కరు గృహాలు నిర్మించుకుని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని ఎంపీ ఎమ్మెల్యే జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులను సూచించారు. శనివారం కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాలులో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం రాష్ట్ర డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాము షావలి, కౌన్సిలర్ అనురాధ , వైసిపి నాయకులు అనిల్ అమృతరాజు కిరణ్ కుమార్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తోందన్నారు. ఇందులో భాగంగా నంద్యాల పట్టణంలోని నూనెపల్లి హరిజనవాడ, విజయపురి కాలనీ, మూలసాగరం, షాదిక్ నగర్ తదితర ప్రాంతాల్లోని అర్హులైన 255 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహాలు నిర్మించుకొని తన సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బొమ్మల సత్రం నుండి నూనెపల్లె వరకు రోడ్డుకిరు వైపులా ఉన్న పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి ఏవైనా సమస్యలు తలెత్తితే గృహ నిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులను సంప్రదించి పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. కొత్త ఇంటి నిర్మించుకొని కొత్త జీవితం ప్రారంభించాలని... అలాగే పిల్లలందరినీ బాగా చదివించి పేదరికం నుండి బయట పడాలని కోరారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన నాడు నేడు, అమ్మబడి తదితర సంక్షేమ కార్యక్రమాల ఫలాల లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా అయిన తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతోందని కొత్త కొత్త పరిశ్రమలు కూడా జిల్లాలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని జెసి వివరించారు.నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం పేద ప్రజల నిరంతర సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరస్తోందన్నారు. ఇందులో భాగంగానే అర్హులైన ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేర్చాలన్న ప్రధాన ఉద్దేశంతోనే ఇంటిపట్టాతో పాటు గృహాన్ని కూడా నిర్మించి ఇస్తోందన్నారు. పట్టాలు పొందిన ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవడంతో పాటు పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో జీవించాలని ఆకాంక్షించారు.స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ చేయడంతో పాటు నివసించే కాలనీకి జగనన్న కాలనీ నామకరణం చేస్తున్నామన్నారు. పేదలు నిర్మించుకునే ప్రతి ఇంటికి ప్రభుత్వము 1,80,000 రూపాయలు ఉచితంగా అందజేస్తుందన్నారు. అలాగే కాలనీలో త్రాగునీటి వసతి, డ్రైనేజీ కాలువలు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు అన్నిటిని సమకూరుస్తున్నామన్నారు. పొదుపు లక్ష్మి సభ్యులు ఉంటే వారికి కూడా అదనంగా మరో 35,000 రూపాయల రుణం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అంతా అగ్ని గుండంగా మారింది...

## -ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.



డోన్‌శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్ట్ చేయడం పై డోన్ పట్టణంలో డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, వారి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ నాయకులు ర్యాలీ నిరసన తెలుపుతూ... సీఎం డౌన్ ,డౌన్ అంటూ నినాదాలు చేస్తూ షాపులు, స్కూల్ లు బంద్ చేపట్టారు. అదేవిధంగా పాతబస్టాండు లో రోడ్డు పై కూర్చుని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి పోలీసులతో మాట్లాడి తెలుగుదేశంపార్టీ నాయకులను బయటకు తీసుకువచ్చారు. నిరసనలో పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులు డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ సుబ్బారెడ్డి ని, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్ ని, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు ని, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ ని, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు ని, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ తో పాటు మరి కొందరిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి బీసీ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లిఖార్జున, డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు టి.ఈ.వెంకటనారాయణ గౌడ్, అడ్వకేట్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ హారుణ్, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, అడ్వకేట్ క్రిష్ణప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# 11 వ రోజు కొనసాగిన ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

## -ఎస్సై మెయిన్స్ పరీక్షకు శనివారం 397 మంది ఎంపిక.



కర్నూలు పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ప్రత్యేక పోలీసు 2 వ బెటాలియన్ లో 11 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు జరిగాయి.ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ , జిల్లా ఎస్పీ జి . కృష్ణ కాంత్ , సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పర్యవేక్షించారు.

శనివారం 800 మంది అభ్యర్థులకు గాను 570 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో మంది 514 అభ్యర్థులు పాల్గొన్నారు. 453 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 453 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.94 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 453 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.396 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.ఎస్సై మెయిన్స్ పరీక్షకు ఈ రోజు 397 మంది అర్హత సాధించారు.ఈవెంట్స్ కు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ మార్కు లిస్ట్ లతో పాటు 3 సెట్స్ జిరాక్స్ కాపీలు (గెజిటెడ్ సంతకం తో )ఖచ్చితంగా తీసుకురావాలని అధికారులు తెలిపారు.

# చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గపు చర్య

## –సోమప్ప సర్కిల్ లో నిరసన చేపట్టిన టిడిపి నేతలు



ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 09)తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును సిఐడి పోలీసులు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ1 గా ఉన్నారంటూ నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యని అక్రమ అరెస్టును నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బివి. జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరులో టిడిపి నేతలు శనివారం నిరసన ప్రదర్శనలు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమప్ప సర్కిల్ నందు టిడిపి నేతలు బైఠాయించారు. సైకో పాలన పోవాలి, సైకిల్ పాలన రావాలి అంటూ నినదించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ1 గా ఉన్నారంటూ సిఐడి పోలీసులు నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. జగన్‌ను ఇంటికి పంపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు పై భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు



గూడూరు:గూడూరులో చంద్రబాబు అక్రమ అరెస్టు పై శనివారం టిడిపి తెలుగు తమ్ముళ్ల ఆగ్రహ నిరసన వ్యక్తం చేశారు. గూడూరు బస్టాండ్ సెంటర్లో నల్లబ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ సుధాకర్ రెడ్డి కే గజేంద్ర గోపాల్ నాయుడు డి సుందర రాజు సులేమాన్ టీచర్ నాగరాజు ఆర్టీవో కృష్ణ కుమ్మరి ఎల్లయ్య రవి చందు కళ్యాణ్ రఘు చిలక శ్రీను ఇబ్రహీం మన్నాన్ బాషా రహిమన్ మాల పుల్లన్న గిడ్డయ్యా వెంకట్ రాముడు కాకి సుంకన్ శాంత రాజు కృష్ణ యాదవ్ గుదిపాడు దేవరాజ్ పెంచికాలపాడు మద్దిలేటి కానపురం సుమన్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది

# వైభవంగా పెద్ద ఆంజనేయ స్వామి ఊరేగింపు



పత్తి కొండ:పత్తికొండ స్థానిక తేరు బజారు నందు వెలసిన పురాతనం శ్రీ పెద్ద ఆంజనేయ దేవాలయం నందు చివరి శనివారం పెద్ద ఆంజనేయస్వామి ఊరేగింపు పత్తికొండ పురవీధుల గుండ అంగరంగ వైభవంగా జరిగింది ఈ సంఘం ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ మరియు సార్ పార్టీ నాయకులు ఎస్ రామచంద్ర రెడ్డి సందర్భంగా గ్రామపంచాయతీ ఈవో అధ్యక్షులు గోవిందరాజులు జయచంద్రస్వామి వారు వెంకటేశ్వర కుమార్లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ పెద్ద ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి అలాగే ప్రతి శ్రావణమాసంలో చివరి శనివారం ఆంజనేయస్వామి ఊరేగింపు నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయిని బ్రాహ్మణ సామాజిక వర్గం ఎంతో ఆనందంగా ఉందని స్వామి సేవ కోసం నాయిని బ్రాహ్మణులు పత్తికొండలో ఏకతాటిపై నిలిచి విజయవంతం చేయడం జరిగింది. నిబద్ధతకు నిదర్శనమని వారు అలాగే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా శనివారం రాత్రి 8 నుండి తెల్లవారుజామున వరకు భజన పోటీలు నిర్వహించడం జరుగుతుందని అలాగే శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామి శ్రావణమాస చివరి శనివారపు ఊరేగింపుని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు బద్రి చిన్నులు శ్రీరామ రఘు రామంజి నాగ పోస్ట్ ఆంజనేయులు రామాంజి మరియు నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు ఆంజనేయస్వామి భక్తులు ఉన్నారు.

# అవినీతి చక్రవర్తుల్లో అగ్రగణ్యుడు చంద్రబాబు,

## -ఎమ్మెల్యే కె.చెన్నకేశవరెడ్డి



ఎమ్మిగనూరు టౌన్,సెప్టెంబర్ 09,(:అవినీతిలో అగ్రగ ణ్యుడు చంద్రబాబు అని, యనకు తప్పక శిక్ష పడాల్సిందేనని ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కె.చెన్నకేశవరెడ్డి పేర్కొ న్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన రెండు మూడు నెలల్లోనే స్కిల్ డెవలప్మెంట్లో అవినీతి చోటు చేసుకుందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అవినీతి పరుల్లో భారతదేశంలోనే అవినీతి చక్రవర్తి చంద్రబాబు అని,అన్ని సరైన ఆధారాలతో సీఐడీ చంద్రబాబును అరెస్ట్ చేయడం న్యాయమేనని అన్నారు.అవినీతికి పాల్పడ్డ చంద్రబాబుకు సరైన శిక్ష వేయాలని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె ఎస్.రఘు,వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుట్టరంగయ్య, టౌన్ బ్యాంకు చైర్మన్ కొమ్మురాజు, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు

# ప్రపంచ కప్ 2023 జట్టు నుంచి చాహల్ ఔట్

ప్రపంచ కప్ 2023 కోసం భారత జట్టులో ఎంపికకాని లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన స్పందనను తెలిపాడు. యుజ్వేంద్ర చాహల్ తన బోల్డ్ స్టేట్‌మెంట్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. భారతదేశానికి చెందిన ఈ స్టార్ క్రికెటర్‌ను సెలక్టర్లు తీవ్రంగా విస్మరించారు. ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ 2023 కోసం టీమ్ ఇండియా నుంచి దూరంగా ఉంచారు. భారత అత్యుత్తమ స్పిన్ బౌలర్‌గా పేరుగాంచిన ఈ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ప్రపంచ కప్ 2023 జట్టు నుంచి తొలగించబడ్డాడు. ఫాస్ట్ బౌలర్లు కాకుండా, ప్రపంచ కప్ 2023 కోసం భారత బౌలింగ్ లైనప్‌లో కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా రూపంలో ముగ్గురు స్పిన్నర్లు ఉన్నారు. ప్రపంచ కప్ జట్టు నుంచి నిష్క్రమించిన తరువాత, యుజ్వేంద్ర చాహల్ తన డిమాండ్‌లలో ఒకదానితో అందరినీ ఆశ్చర్యపరిచాడు. దీనిపై స్పందించిన యుజ్వేంద్ర చాహల్ ఎంపిక తన చేతుల్లో లేదని అన్నాడు. భారత్ తరపున టెస్టు క్రికెట్ ఆడాలనేది తన పెద్ద కల అని యుజ్వేంద్ర చాహల్ చెప్పుకొచ్చాడు. యుజ్వేంద్ర చాహల్ ఒక ఆంగ్ల వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, 'తమ దేశం కోసం అంతర్జాతీయ క్రికెట్ ఆడాలనేది ప్రతి ఆటగాడి కల. ఒక క్రికెటర్ తన దేశం కోసం తెల్లటి



దుస్తులలో ఎర్రటి బంతితో క్రికెట్ ఆడినప్పుడు, అతను అగ్రస్థానంలో ఉంటాడు. నేను కూడా అలాంటిదే సాధించాలనుకుంటున్నాను. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నేను చాలా సాధించాను. కానీ, ఇప్పుడు నా తదుపరి లక్ష్యం భారత్‌కు టెస్టు క్రికెట్ ఆడటమే' అంటూ చెప్పుకొచ్చాడు. యుజ్వేంద్ర చాహల్ మాట్లాడుతూ, 'నా పేరు ముందు టెస్ట్ క్రికెటర్ ట్యాగ్ చూడాలనుకుంటున్నాను. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో మూడు మ్యాచ్‌లలో ఆడేందుకు యుజ్వేంద్ర చాహల్ ఇటీవల ఇంగ్లీష్ కౌంటీ జట్టు కెంట్‌తో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. యుజ్వేంద్ర చాహల్ కెంట్ హోమ్ మ్యాచ్‌లకు నాటింగ్‌హామ్‌షైర్, లంకాషైర్, సోమర్‌సెట్‌తో జరిగే మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. యుజ్వేంద్ర చాహల్ కెంట్ తరపున ఆడిన రెండవ భారతీయ ఆటగాడిగా నిలిచాడు. ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ జూన్-జూలైలో కెంట్ తరపున ఐదు మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 13 వికెట్లు పడగొట్టాడు. యుజ్వేంద్ర చాహల్ భారత్ తరపున 72 వన్డే మ్యాచ్‌లు ఆడి 121 వికెట్లు పడగొట్టాడు. యుజ్వేంద్ర చాహల్ కూడా వన్డేల్లో రెండుసార్లు 5 వికెట్లు పడగొట్టాడు. యుజ్వేంద్ర చాహల్ ఈ ఏడాది కేవలం రెండు వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడి మూడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు.

# బంగ్లాదేశ్?కు 'డూ ఆర్ డై' మ్యాచ్

శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ బంగ్లాదేశ్‌కు 'డూ ఆర్ డై' లాంటిది. శ్రీలంకపై బంగ్లాదేశ్ ఓడిపోతే.. నిష్క్రమించడం దాదాపు ఖాయం. సూపర్-4 తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్ లో బంగ్లాదేశ్ ఏడు వికెట్ల తేడాతో ఘోర ఓటమి చెందింది. ఇప్పుడు బంగ్లా క్లిష్ట పరిస్థితుల్లో ఉండగా.. శ్రీలంకతో మ్యాచ్ గెలిచి క్వాలిఫై అవ్వాలని చూస్తుంది. ఇదిలా ఉంటే.. లీగ్ దశలో నజ్ముల్ హెుస్సేన్ శాంటో, మెహిదీ హసన్ మిరాజ్ సెంచరీలు చేసి అద్భుతమైన ప్రదర్శన చూపించారు. కానీ ఆ తర్వాత రెండు మ్యాచ్‌లలో పేలవ ప్రదర్శన చూపించారు. దీంతో శ్రీలంకపై 164, పాకిస్థాన్‌పై 193 పరుగులకు ఆలౌట్ అయింది.మరోవైపు శ్రీలంక జట్టులో మహీష్ తీక్షణ, మతీషా పతిరనా వంటి కీలక బౌలర్లు ఉన్నారు. బంగ్లాదేశ్‌ను 200 కంటే తక్కువ స్కోరు వద్ద ఆపడంలో ఈ ఇద్దరు బౌలర్లు ముఖ్యమైన పాత్ర పోషించారు. అంతేకాకుండా.. ఆఫ్ఘనిస్తాన్‌పై నాలుగు వికెట్లు తీసిన కసున్ రజిత కూడా మంచి ఫాంలో ఉన్నాడు. ఇలాంటి బౌలింగ్ లైనప్ ముందు బంగ్లాదేశ్ మంచి స్కోరు సాధించాలంటే.. టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ మెరుగైన ప్రదర్శన చేయాల్సి ఉంటుంది.

ఇక గాయం కారణంగా శాంటో ఆసియా కప్ కు దూరం కానున్నాడు. దీంతో బంగ్లా జట్టుకు పెద్ద దెబ్బ అని చెప్పవచ్చు. లీగ్ దశలో సూపర్ సెంచరీ చేసిన అతనిపై జట్టుకు చాలా నమ్మకం ఉండేది. దీంతో బంగ్లాదేశ్ కు దెబ్బ మీద దెబ్బ అని చెప్పవచ్చు. అయితే అతని స్థానంలో లిటన్ దాస్ జట్టులోకి వచ్చాడు. అతని నుండి జట్టు మెరుగైన ప్రదర్శనను ఆశిస్తుంది. అటు శ్రీలంక కెప్టెన్ దసున్ షనక కూడా ఫాంలో లేడు. అతని నుంచి జట్టు మెరుగైన ప్రదర్శనను ఆశిస్తోంది. చాలా సందర్భాలలో పేలవ ప్రదర్శన చూపించిన షనక.. ఇప్పటికైనా అతని ఆట తీరును మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇదిలా ఉంటే.. శ్రీలంకను తక్కువ స్కోరుకే కట్టడి చేయాలంటే బంగ్లా బౌలర్లలో తస్కిన్ అహ్మద్, షోరీఫుల్ ఇస్లామ్‌తో పాటు కెప్టెన్ షకీబ్ అల్ హసన్ కూడా బౌలింగ్ లో రానించాల్సి ఉంటుంది.



## జస్ప్రీత్ బుమ్రా తిరిగి భారత జట్టులోకి..

ఆసియా కప్ 2023లో భాగంగా దాయాదులు భారత్, పాకిస్తాన్ జట్లు మరోసారి తలపడనున్నాయి.గ్రూప్ దశలో ఇప్పటికే ఓసారి తలపడిన ఇండో-పాక్.. సూపర్-4లో భాగంగా ఆదివారం కొలంబో వేదికగా అమీతుమీ తెల్చుకోనున్నాయి. అయితే ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌కు ముందు భారత అభిమానులకు ఓ శు భవార్త. సతీమణి డెలివరీ నేపథ్యంలో స్వదేశానికి వెళ్లిన స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తిరిగి భారత జట్టుతో కలిశాడు. ఈ మేరకు ఓ స్పోర్ట్స్ ఛానెల్ తమ నివేదికలో పేర్కొంది.ఆసియా కప్ 2023 కోసం శ్రీలంకలో ఉన్న జస్ప్రీత్ బుమ్రా.. గత ఆదివారం హుటాహుటిన స్వదేశానికి వచ్చాడు. బుమ్రా సతీమణి, స్టార్ స్పోర్ట్స్ యాంకర్ సంజనా గణేషన్‌కు డెలివరీకి సమయం దగ్గరపడటంతో బుమ్రా ఉన్నపళంగా ముంబై చేరుకున్నాడు. సంజనా పండంటి మగబిడ్డకు సోమవారం ఉదయం జన్మనిచ్చారు. 2-3 రోజులు భార్య, కొడుకు వద్ద ఉన్న బుమ్రా.. ఆసియా కప్ కోసం శ్రీలంక చేరుకున్నాడు. శుక్రవారం భారత జట్టు శిబిరంలో చేరినట్లు తెలుస్తోంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉంటాడు.వెన్ను గాయంతో దాదాపుగా ఏడాది పాటు జస్ప్రీత్ బుమ్రా భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. శస్త్రచికిత్స అనంతరం బెంగళూరులోని ఎన్సీఏలో ఫిట్‌నెస్ సాధించి.. ఇటీవల ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌తో పునరాగమనం చేశాడు. పునరాగమనంలో అద్భుత ప్రదర్శన చేసిన బూమ్ బూమ్ బుమ్రా.. ఐర్లాండ్ నుంచి నేరుగా ఆసియా కప్ 2023కోసం శ్రీలంక చేరుకున్నాడు. నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరమయిన అతడు కీలక పాకిస్తాన్ మ్యాచ్‌కు అందుబాటులోకి వచ్చాడు.

# ప్రపంచకప్ 2023లో బెన్ స్టోక్స్ కు చోటు

భారత్‌లో జరగనున్న వన్డే ప్రపంచకప్ 2023లో కొన్ని దేశాలు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. ప్రస్తుత ఛాంపియన్ ఇంగ్లండ్ తన టైటిల్‌ను కాపాడుకునేందుకు గత నెలలోనే 15 మంది ఆటగాళ్ల పేర్లను వెల్లడించింది. జోస్ బట్లర్ నేతృత్వంలోని జట్టు ఇప్పటికే అద్భుతమైన ఆటగాళ్లతో నిండి ఉంది. వారు ఈ ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్నారు. ఇదిలా ఉంటే, చాలా కాలంగా గాయంతో బాధపడుతున్న, ప్రపంచకప్ తర్వాత ఆపరేషన్ చేయించుకోవాల్సిన అవకాశం ఉన్న పేరుకు కూడా ఛాన్స్ ఇచ్చారు. ఆయనెవరో కాదు గత ప్రపంచకప్ ఫైనల్‌లో హీరోగా నిలిచిన బెన్ స్టోక్స్. ఏడాది క్రితమే వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన వెటరన్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్.. తాజాగా జట్టును మళ్లీ ఛాంపియన్‌గా నిలపాలన్న నిర్ణయాన్ని మార్చుకున్నాడు. స్టోక్స్ నిర్ణయం ఇంగ్లండ్ క్రికెట్ జట్టు, దాని అభిమానులను సంతోషపెట్టింది. అయితే అతని ఫిట్‌నెస్ గురించి పెద్ద ప్రశ్న మిగిలిపోయింది. ఇంగ్లండ్ టెస్ట్ కెప్టెన్ స్టోక్స్ చాలా కాలంగా మోకాలి సమస్యలతో బాధపడుతున్నాడు. అయినప్పటికీ అతను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపికయ్యాడు. ప్రపంచకప్‌లో ఆడడం వల్ల అతని గాయం మళ్లీ తీవ్రం కాదా అనే ప్రశ్న తలెత్తుతున్నప్పటికీ? ప్రపంచ కప్



ముగిసిన రెండు నెలల తర్వాత, ఇంగ్లండ్ టెస్ట్ జట్టు భారత్‌లో పర్యటించాల్సి ఉంది.

ఇటువంటి పరిస్థితిలో స్టోక్స్ గాయం జట్టును ఇబ్బందుల్లోకి నెట్టవచ్చు. కాబట్టి ఈ ఆందోళన కూడా ఉంది. అయితే స్టోక్స్ మాత్రం ఇందుకోసం ప్లాన్ చేశాడని స్పష్టం చేశాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ ప్రారంభానికి ముందు, స్టోక్స్ మీడియాతో సంభాషణలో ఈ ప్రశ్నకు సమాధానమిచ్చాడు. ప్రపంచ కప్ తర్వాత, ఈ గాయం నుంచి బయటపడటానికి తాను సిద్ధమవుతున్నానని చెప్పుకొచ్చాడు. స్టోక్స్ తన ప్రణాళిక గురించి బహిరంగంగా చెప్పడానికి నిరాకరించాడు. అయితే ఇంగ్లాండ్ టెస్ట్ కెప్టెన్ దాని గురించి కొంతమంది నిపుణులతో మాట్లాడినట్లు స్పష్టంగా తెలిపాడు. ప్రపంచకప్ తర్వాత గాయం నుంచి బయటపడేందుకు చక్కటి ప్రణాళిక రూపొందించామన్నారు. గాయం కారణంగా, యాషెస్ సిరీస్‌లోని చివరి 3 టెస్టుల్లో స్టోక్స్ బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే ఆడవలసి వచ్చిం. ప్రపంచ కప్‌లో కూడా ఈ పాత్రలో ఆడటం చూడొచ్చు. అయినప్పటికీ, అతను వచ్చే ఏడాది ఆల్‌రౌండర్‌గా ఫీల్డ్‌లోకి రావాలని కోరుకుంటున్నాడు. దీని కోసం అతను తన మోకాలి సమస్యను అధిగమించాలనుకుంటున్నాడు. ప్రపంచ కప్ ముగిసిన వెంటనే స్టోక్స్ మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోవాలని నిజంగా యోచిస్తున్నట్లయితే.. అది ఇంగ్లండ్ భారత పర్యటనపై ప్రభావం చూపుతుంది. జనవరిలో 5 టెస్టు మ్యాచ్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ భారత్‌లో పర్యటించాల్సి ఉంది. ఇటువంటి పరిస్థితిలో స్టోక్స్ ఈ సిరీస్ నుంచి పూర్తిగా నిష్క్రమిస్తాడు లేదా చివరిలో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడగలడు.

# ఈ నెల 11 వ తేదీ న కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో "స్పందన" కార్యక్రమం

-జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

కర్నూలు, సెప్టెంబర్ 9 : ఈనెల 11 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో "స్పందన" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారుజిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐ అభ్యర్థుల దేహ దారుఢ్య పరీక్షలను పరిశీలించినరాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్



కర్నూలు పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్ పరిధిలో కర్నూలు ప్రత్యేక పోలీసు 2 వ బెటాలియన్ లో జరుగుచున్న ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ అతుల్ సింగ్ శనివారం సెలక్షన్ ఎంపికను ఆరా తీసి, పరిశీలన చేశారు.అడిషనల్ డీజీ గారితో పాటు కర్నూల్ రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ , కర్నూలు 2 వ ఎపిఎస్పీ రేంజ్ బెటాలియన్ డిఐజి సిహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ , సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఉన్నారు.

పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి దిశా , నిర్దేశం చేశారు.సిబ్బందికి బాగా పని చేయాలని సూచించారు.బయోమెట్రిక్, ఎత్తు, బరువు, చాతీ కొలతల పరికరాలను , కంప్యూటర్ లో సర్టిఫికెట్స్ అప్లోడ్ స్కానర్లు , వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.లను పరిశీలించారు.ఫిజికల్ మెజర్మెంట్ , ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లలో పాల్గొన్న అభ్యర్థులతో అడిషనల్ డీజీ అతుల్ సింగ్ ఐపియస్ గారు కొద్దిసేపు మాట్లాడారు.అభ్యర్థులు బాగా రాణించాలన్నారు.

అందరూ అర్హత సాధించి , వ్రాత పరీక్షలు బాగా రాసి ఎస్ఐ ఉద్యోగాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, డిఎస్పీలు, సిఐలు ,ఆర్ఐలు, పాల్గొన్నారు.

# ఆరోగ్య జీవనానికి యోగ సాధననే మార్గం

- అట్టహాసంగా 48వ రాష్ట్రస్థాయి యోగా పోటీలు ప్రారంభం.

- మేయర్ రామయ్య,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.



కర్నూల్ : ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగ సాధనను మార్గం చేసుకోవాలని కర్నూలు నగరపాలక మేయర్ రామయ్య, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి లు అన్నారు. శనివారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియం నందు యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగ అసోసియేషన్ ఆఫ్ కర్నూల్ డిస్టిక్ సంయుక్తా ఆధ్వర్యంలో 48వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సీనియర్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

మేయర్ రామయ్య,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూల్ నగరపాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ,రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, అవుకు జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, స్పోర్ట్స్ అథారిటీ మాజీ యోగ డైరెక్టర్ రవీంద్రనాథ్,జిల్లా క్రీడా శాఖ సీఈఓ పి.వి రమణ,కార్పొరేటర్ శ్వేతా రెడ్డి,జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్ రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి లు పాల్గొని జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ బి.వై రామయ్య మాట్లాడుతూ విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఆరోగ్యంగా జీవనాన్ని కొనసాగించేందుకు యోగా సాధన ఉపకరిస్తుంది అన్నారు.రాష్ట్ర యోగ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు 2000 మందికి యోగా ఉచిత సాధన చేయిస్తూ వారి అభివృద్ధికి నిరంతరం పాటు పడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దైనందిక జీవితంలో ప్రతి విద్యార్థి ఫిట్నెస్ వైపు అడుగులు వేస్తున్నారని అందులో భాగంగా క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలని అన్నారు.క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.అనంతరం కేఎంసీ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ కర్నూల్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగా అభివృద్ధి కోసం పార్కులను కేటాయిస్తూ కర్నూలు ప్రజలను ఆరోగ్యవంతులుగా చేసేందుకు జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర యోగ సంఘం టెక్నికల్ చైర్మన్ సెల్వం, రాష్ట్ర యోగ సంఘం కోశాధికారి మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ మండలి సలహా చైర్మన్ బెల్లం మహేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సంఘాల సుదర్శన్ రెడ్డి నారాయణరెడ్డి, మరికొందరు కార్పొరేటర్లు,ఉమ్మడి 11 జిల్లాల నుంచి 500 మందికి పైగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు

# తమ భూములకు పరిహారం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆందోళన

## బుద్వేల్ దళిత రైతులు ప్రభుత్వానికి వినతి - మా ఎకరం భూమికి 800 గజాల స్థలం చొప్పున ఇవ్వాలి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ కు చెందిన దళిత రైతులు తమ భూమి తీసుకున్న ప్రభుత్వం ఎకరానికి 800 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ దళిత రైతులు తమ భూముల వద్ద గల కూడా కార్యాలయం ముందు 82 మంది పట్టాదారుల కుటుంబాలు బైఠాయించి ప్రభుత్వాన్ని సానుకూల దృక్పథంతో విజ్ఞప్తి చేశారు. బుద్వేల్ దళిత రైతులకు 1978లో ఇందిరా గాంధీ హయంలో ఐదు ఎకరాల చొప్పున వ్యవసాయ భూమి దున్ను కొని జీవనం సాధించటానికి ఇచ్చింది. అయితే ఈ భూములను ప్రభుత్వం అవసరం నిమిత్తం 1995లో ఇప్పుడు అసైన్డ్ భూమిని రద్దుచేసి స్వాధీనం చేసుకుంది. అయితే ఈ భూమి తిరిగి తీసుకున్నందుకు దళిత రైతులు ప్రభుత్వానికి మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు విజ్ఞప్తులు ఇవ్వటంతో కుటుంబానికి 800 గజాలు చొప్పున ఇచ్చిందని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరని బాలరాజు, కోరని సదానందం వివరించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కుటుంబాలు పెరిగాయని కుటుంబాల కనుగొనంగా



ఎకరానికి 800 గజాల ప్రస్తుతం ఇచ్చిన 800 గజాలకు అదనంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తామందరం వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కూలీలుగా ప్రవేటు ఉద్యోగులుగా పనిచేస్తున్నామని ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్,ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, రాజేంద్రనగర్ ఆర్డిఓ, తహసిల్దార్ లకు వినతి పత్రాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తమకు అందజేసిన



భూములను వేలం వేస్తున్న దృష్ట్యా న్యాయం చేసి తమ పిల్లలకు ఇల్లు నిర్మించుకొని జీవించటానికి మానవతా దృక్పథంతో తమ న్యాయమైన కోరికను పరిష్కరించాలని కోరారు. 18 సంవత్సరాల పోరాటం తర్వాత తమకు ప్రభుత్వము

నష్టపరిహారం కింద ఇచ్చిన కుటుంబానికి 50 గజాల చొప్పున కూడా రాలేదన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తమకు న్యాయం చేస్తారని నమ్మకం ఉందని కోరని బాలరాజ్, కోరని సదానందం లతోపాటు రైతులు అన్నారు.

## టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆందోళన



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్ టిడిపి నాయకులు ఆందోళన చేపట్టారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ చౌరస్తాలో అత్తాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనివెల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాలతో ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీ అధినేత చంద్రబాబు ప్రజలను కలుసుకుని సమస్యలపై పోరాటం చేస్తుంటే అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం పనిచేయడం నిరంకుశ పాలన కొనసాగిస్తూ ప్రతిపక్షాలను ప్రజా సమస్యలపై ప్రశ్నించకుండా తొక్కే ప్రయత్నం చేస్తుందని ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఏనుగు కృష్ణారెడ్డి,సోమారం రాజ్ కుమార్, నాగులపల్లి వెంకటేష్, పి మధుకర్ ,అజయ్, కత్తి దామోదర్ రావు, బాలరాజ్ ,జంగయ్య, బాలప్ప ,కొండారెడ్డి, శ్రీనివాస్ ,రవీందర్, మాలిక్ ,ఆనంద్, మురళి ,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థికి మల్లారెడ్డి దరఖాస్తు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 రాజేంద్రనగర్ నియో కవర్గ బీజేపీ అభ్యర్థిగా తనకు బీజేపీ నుంచి టికెట్ ఇవ్వాలని కోరుతూ చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ నారగుడెం మల్లారెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఇన్చార్జులు దాసోజు మల్లేష్ ,ఆకుల విజయల కు బిజెపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తన శ్రేయోభిలాషులతో కలిసి దరఖాస్తు పత్రాన్ని అందించారు. సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ... నలభై ఏళ్లుగా పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ అటల్ బిహారి వాజ్ పాయ్, నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడుస్తూ తన పూర్తి జీవితాన్ని బీజేపీ పార్టీకే అంకితం చేస్తూ వివాహం కూడ చేసుకోకుండా తన పూర్తి సమయాన్ని పార్టీకే సేవలందించానన్నారు. నారగుడెం మల్లారెడ్డి ఇరవైకి పైగా ఎన్నికల్లో పని చేసిన అనుభవజ్ఞులు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూడు కార్పొరేటర్ సీట్లు గెలవడానికి కూడా మల్లారెడ్డి అహర్నిశలు కృషి చేసారు .కావున వారికి అనుకూలంగా బీజేపీ అధిష్టానం టికెట్ కేటాయించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ కార్యకర్తలు కోరుకుంటున్నారని పార్టీ తప్పనిసరిగా టికెట్ కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో రాచూరి రాజశేఖర్, కాడెం సుధాకర్ ,నల్లింగ్ రమేష్ ,సాబాధ విజయ్ కుమార్, హరికృష్ణ , పంతులోళ్ళ హరి, పుస్తకాల అశోక్, మూల శ్రీనివాస్ గౌడ్, కాకుళారం కృష్ణ, కొండమీది లింగం, కిరణ్ చారి ,రాజు పైల్వాన్ సాయి యాదవ్ ,విట్టల్, శ్రీనివాస్ ,మణికంఠ, విజయ్ ,రావుత్ లఖన్ ఉపేందర్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, బీటుకురి సతీష్, లంబాడీ వెంకటేష్ సోమనాథ్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పొట్ట శ్రీను ,వంశి యాదవ్ నరేష్ ,బాలకృష్ణ , గ్రామస్తులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి కోసం పార్టీ కార్యాలయంలో వై శ్రీధర్ దరఖాస్తు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తమ పేరును పరిశీలిం చాలని నగరంలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ దరఖాస్తు చేసుకున్నారు. శనివారం రాజేంద్రనగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి బాబురావు నేతృత్వంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఎం కొమరయ్య, డివిజన్ దళిత మోర్చా నాయకులు ఈ వేణుగోపాల్, తదితరులు బిజెపి కేంద్ర కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులను అందజేశారు.

## జనహిత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఓటర్ నమోదుకు విశేష స్పందన



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ కు చెందిన జనహిత వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడ జనప్రియ అపార్ట్మెంట్ ప్రధాన గేటు వద్ద ఏర్పాటుచేసిన ఓటర్ నమోదు కార్యక్రమానికి స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఎన్నికల సిబ్బంది, జనహిత వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఓటర్ నమోదు కోసం వచ్చిన ప్రజలకు సూచనలు సలహాలు ఇస్తూ సహకరించారు. అనంతరం ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి భారత పౌరుడి హక్కు అని అందుకోసం దేశం కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తికి ఓటు వేసే విధంగా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు అపర్ణ, ఎం వనిత తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్, ఆలేరు అసెంబ్లీ బిజెపి అభ్యర్థి గా ఉమామహేశ్వర్ రెడ్డి దరఖాస్తు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి రాజేంద్రనగర్, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల బిజెపి అభ్యర్థులుగా తమ పేరును పరిశీలించాలని దరఖాస్తు చేసుకున్నారు. శనివారం నగరంలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయంలో బిజెపి నాయకురాలు అపర్ణ , వనిత,సంగీత లతో కలిసి తమ దరఖాస్తు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండే ఏబీవీపీలో పని చేశానని, బిజెపిలో వివిధ హోదాలలో పని చేస్తూ పార్టీ కోసం ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలన్నారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తనకు పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలుపు ఖాయమన్నారు.

## రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా తోకల శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9 తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాజేంద్రన గర్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా తమ పేరును పరిశీలించాలనిమైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి బిజెపి అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రానున్న ఎన్నికలలో రాజేంద్రనగర్ నియోజీకవర్గం నుండి టికెట్ కోసం దరఖాస్తుచేయడం కోసం పార్టీ కార్యాలయం కు భారీగా నాయకులతో కలిసి రాజేంద్రనగర్ యువననాయకులు మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..

. తాను పార్టీ కోసం ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నానని రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా, బిజెపి అధిష్టానం సూచించిన మేరకు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ పని చేశానన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిజెపి గెలిపి లక్ష్యంగా తాను నిరంతరం కృషి చేస్తున్నానన్నారు.

తన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్టానం పరిశీలించి పార్టీ టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో రాజేంద్రనగర్లో కమలం వికసించే విధంగా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమరో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులుఆడీకే జనార్ధన్, పార్టీ నాయకులు లక్ష్మయ్య ,నందు, బాబు కోవకుల, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, పాండు యాదవ్, శేకర్, శివ గౌడ్, ప్రదీప్,రాజ్ కుమార్, సాయి, పవన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తొలి తరం తెలంగాణ ఉద్యమ నాయకుడు సామయాదవ రెడ్డికి ఘనంగా నివాళులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి కి చెందిన తెలంగాణ తొలి ఉద్యమ నాయకుడు సామ యాదవ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామా భూపాల్ రెడ్డి కొనియాడారు. శనివారం దివంగత యాదవ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఉప్పర్ పల్లి చౌరస్తాలో ఆయన విగ్రహానికి వివిధ పార్టీల నాయకులకు కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామ భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... దివంగత సామ యాదవ రెడ్డి 1969 తొలి ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన పాత్ర పోషించారన్నారు. 1969 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీతారాంబాగ్ నియోజ కవర్గం నుండి తెలంగాణ ప్రజా సమితి అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, కార్యదర్శి ఎం కొమురయ్య, భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మ్యాడం రామేశ్వరరావు,సామ యాదిరెడ్డి కుమారుడు సామ నవీన్ రెడ్డి, బి ఆర్ ఎస్



రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలువు మహేష్, జాలిగం చిత్తారి, సురేష్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించిన టీడీపీ నాయకులు



మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని ఎలాంటి ఆధారం లేకుండా ఏపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని టీఎన్ టీయూసీ ప్రధాన కార్యదర్శి మణిరామ్ సింగ్,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఖండిస్తుందని బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ అన్నారు.ఎలాంటి ఆధారం లేకుండా అర్ధరాత్రి పోలీసులతో ముకుమ్మడిగా దాడి చేయించి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తెలంగాణలో ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు. మాట్లాడుతూ రానున్న కాలంలో మీ ఓటమిని మీరే అంగీకరించినట్లు అయిందని ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా తెలివిగలవారని వారి కనుచూపుల్లో మీరు మాడి మసైపోవటం తధ్యమని అన్నారు జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని బర్తరం చేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో వైసిపి అరాచకం దౌర్జన్యం చేస్తున్నారని టీ మణి రామ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు రానున్న కాలంలో ప్రజలు మీకు తగిన బుద్ధి శాస్తి చెబుతారని వెంటనే చంద్రబాబు నాయుడు గారిని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో తెలంగాణలో కూడా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజక వర్గం ఇంచార్జ్ గద్దల నారాయణ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్ సిరికొండ కనకయ్య పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య టిఎన్టిసి జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం గోకర్ణ శేఖర్ ఆయిల్ శంకర్ ఎండి హసన్ ఎస్కే యాసీన్ హరికిషన్ పాండే పుల్లూరి పోశం ఎన్ పుల్లయ్య ఎస్ కే ఇమామ్ బిట్ట గోపాల్ ఎస్ సదానందం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దేవాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన సీపీ

రాయల్ పోస్ట్ ప్రతినిధి...మంచిర్యాల జోన్ దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి సందర్శించి పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది తో మాట్లాడి క్రమశిక్షణగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5%ూ% ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టీకాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , బీసీ/ పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని వివరాలు మరియు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డయాల్ 100 కాల్ వచ్చినప్పుడు సంఘటన స్థలం కు వెళ్ళడానికి పట్టే సమయం లను బ్లూ క్లోట్స్ సిబ్బంది ట్యాబ్ లలో చెక్ చేయడం జరిగింది ప్రజలు అందించిన ఫిర్యాదులపై తక్షణమే





స్పందించి బాధితులకు న్యాయం చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే కేసుల సంబంధించి వివరాలను, పోలీస్ స్టేషన్ పరిధి, సరిహద్దు ప్రాంతాల వివరాలు, తరుచు ఉండే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల పనితీరు, నేరాల నియంత్రణ గురించి తీసుకుంటున్న నివారణ చర్యల గురించి ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత పోలీసులపై ఉందన్నారు. నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు.పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

## నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు



పెద్దవురా మండల/ కేంద్రంలో నూతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు భగత్ కుమార్ ఈ కార్యక్రమం లో జడ్పీటీసి అబ్బిడి కృష్ణ రెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జటవత్ రవి నాయక్,మార్కెట్ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య,కో -అప్షన్ సభ్యులు %ాఖ%. భాషీర్, పార్టీ ప్రధాన కార్యదర్శి మునిరెడ్డి, మైనార్టీ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు %ాఖ%. అబ్బాస్, మండల యూత్ నాయకుడు మెండే సైదులు యాదవ్, మూడవత్ శివాజీ నాయక్, మండల %ీ% సెల్ అధ్యక్షుడు రామావత్ రవి,మండల %ాజ% సెల్ అధ్యక్షుడు పెద్దులు,మార్కెట్ డైరెక్టర్ కిషన్ నాయక్, %దీ=ా% విద్యార్థి నాయకుడు జోగు రమేష్,పెద్దవూర మండల ఎంపీటీసీ,సర్పంచ్ లు స్థానిక %వీ=ా%, ఎంపీడీఓ పంచాయతీ రాజ్ సిబ్బంది, స్టానిక సెక్రెటరీ తదితరులు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# 7 % లేని వాళ్ళ చేతుల్లో 7 పార్టీలా...



నల్గొండ/ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపుమేరకులిధర్మ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో 7% లేని అగ్రకులాలు 7 రాజకీయ పార్టీలకు నాయకత్వం వహించడం ఏమిటీ అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు మహారాజ్ మాట్లాడుతూ ఈ నాయకత్వ స్థానం నుండి అగ్రకుల దొరలు (వెలమ రెడ్డి కమ్మ ) తొలగి పోవాలన్నారు. ఆయా పార్టీ లన్నింటినీ 93% ఉన్న %ఎ౩, ౦౩, ర%, ల చేతిలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై జిల్లా కేంద్రంలో 11వ తేదీన అంబేద్కర్ చౌరస్తాలో నల్గొండ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శులు వెంకన్న ,ఎల్లయ్య, శ్రీను, ఉపాధ్యక్షులు గిరి ,జగన్ ,శంకర్.. కార్యదర్శులు వినోద్ ,రవి, వంశీ ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే ను కలిసిన తుక్కాపురం గౌడ సంఘం సభ్యుల



9-09-2023 ఆత్మకూర్(యం) మం డలం లోని తుక్కాపురం గ్రామం గౌడ సంఘం సభ్యులు ఆలేరు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డ ని కలవడం జరిగింది గౌడ సంఘం అధ్యక్షులు చెరుకు మల్లేష్ గ్రామానికి గౌడ సంఘం బిల్డింగ్ మంజూరు చేయగలరని కోరారు దానికి ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి వారం పది రోజులలో మీ గ్రామానికి గౌడ సంఘం బిల్డింగ్ మంజూరు చేయిస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎరుకల బాల నర్సయ్య, మాజీ సర్పంచ్ చిక్కిరి మంగమ్మ రవి, గౌడ సంఘం అధ్యక్షులు చెరుకు మల్లేష్ సభ్యులు ఎరుకల వెంకటేష్, పొనగాని సోమయ్య ,ఎరుకల పాపయ్య ,పొనగాని సతీష్ ,ఎరుకల వెంకటేష్ నవీన్, పొనగాని దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం , ప్రజా వ్యతిరేక విధానాలపై,సిపిఎం నిరసన



09-09-2023 ఆత్మకూర్ (యం)మండలంలో పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల, ప్రజా వ్యతిరేక విధానాలపై, సీపీఎం పార్టీ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఆత్మకూరు మండలం, కప్రాయపల్లి గ్రామంలో, నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ విధానాలతో, దేశంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు కొనలేని విధంగా, రోజురోజుకు, అద్దు, అదుపు, లేకుండా పెరుగుతున్నాయని, అన్నారు. కుల, మత, ఘర్షణలు, ఉద్యోగాలు లేక, నిరుద్యోగులు, %+ూ% పేరుతో, పన్నుల బారంతో, బియ్యం, పప్పు, కూర గాయాలు, వంట నూనెల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ప్రజలు గగ్గోలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మొన్నటి వరకు,రూ 1200/ లు ఉన్న గ్యాస్ ధర, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలను, దృష్టిలో పెట్టుకొని, 200/ రూపాయలు తగ్గిస్తునట్లు ప్రకటించారు. కానీ, మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 500/ రూపాయలు ఉన్న గ్యాస్ ధర, మోడీ ప్రభుత్వ, ఈ తొమ్మిదేండ్ల కాలంలో, ఏకంగా రూ 1200/ వందల రూపాయలకు పెరిగిన విషయాన్ని, ఎన్నికల కోసం 200/ తగ్గించిన విషయాన్ని కూడ ప్రజలు గమనిస్తూనారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. మళ్ళీ ఎన్నికల్లో గెలవాలని, కొత్త, కొత్త, హామీలతో, ప్రజలముందు వస్తున్నారని, ఈ ఎన్నికల్లో ప్రజలు, వారికి తగిన బుద్ది చెప్పాలని కోరారు.

# బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోడి రమేష్ దరఖాస్తు



..మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయుటకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ నాయకుడు కోడి రమేష్ దరఖాస్తు చేసుకున్నారు. ఆయనతో పాటు పట్టణ ప్రధాన కార్యదర్శిలు కనక విజయ్. గడ్డం నరేష్. బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్. ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్. పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్. మోటగరి రాజేష్. ముత్తునూరి నాగరాజు. ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు పీక లక్ష్మణ్. ఎస్సీ మోర్చా పట్టణ కార్యదర్శి గడ్డం చిన్ని కృష్ణ. బీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు బాసబోయిన యుగేందర్. ఉపాధ్యక్షులు బండారి అశోక్. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి. ప్రధాన కార్యదర్శి స్రవంతి. బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బొపెల్లి అజయ్. కార్యదర్శి జిమ్మిడి వెంకటేష్. మీరు నాయకులు దూడపాక బలరాం పాల్గొన్నారు.

## బాలుర గురుకులంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

...ప్రజల్లో తన అక్షం లద్వారా చైతన్యాన్ని రగిచి జాతీయోధ్యమంలో పాల్గొని స్ఫూర్తినిచ్చిన అక్షర సూ ర్యుడు కాళోజీ నారాయణ రావు అని తెలంగాణ సాం ఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు అన్నారు. శనివారం కాళోజీ జయంతి సం దర్భంగా సిఓఈ లో తెలుగు డిపార్ట్మెంట్ ఆద్వ ర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాలకుల తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలక్షేమం కోసం జీవితాంతం కృషిచేసిన తెలగాణ తొలిపొద్దు కాళోజీ అన్నారు. ప్రజల భాదలను అర్థంచేసుకొని అన్యాలను ఎదురిస్తూ చివరికంటా ప్రజల పక్షాణ నిలబడిన ధీరోదాత్తుడని ఆయన సేవలను తెలంగాణ సమాజం గుర్తించడం గర్వకారణమన్నారు. విద్యార్థులు ఆయనను కార్యదిక్షతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ముందుగా కాళోజీ చిత్రపతానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.







## బొట్టుపెట్టి సాధారంగా చలమల కృష్ణారెడ్డినిఆహ్వానమిస్తున్న చిన్నారి.

సంస్థాన్ నారాయణపురం. ఆర్బి రాములు. బడుగు బలహీన కష్టానష్టాలను



తెలుసుకోవడానికి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మండలంలోని రాధానగర్ తండా సీత తండా రాధా నగర్ తండా గిరిజన మహిళలు భారీ సంఖ్యలో చేరుకొని చలమల కృష్ణారెడ్డి గారికి డప్పుల ఆటలతో గిరిజన నృత్యాలతో సాదరంగా ఆహ్వానిస్తూ ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిచలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేద మధ్యతరగతి వారందరికీ 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని దళిత బంధు ఏర్పాటు చేస్తామని అందరికీ న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు వ్యతిరేకంతో ఉన్నారని అన్నారు గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికీ అలాగే ఉన్నాయి కానీ కెసిఆర్ ప్రభుత్వం ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే గిరిజనులకు పోడు భూములకు పట్టాలి ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుకుల బాలకృష్ణ బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ జక్కిడి చంద్రారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు వాంకుడోత్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు

# 309 పంచాయితీ సెక్రటరీలను ఉద్యోగులుగా గుర్తింపు...

- మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాల అందజేత
-పాలన సౌలభ్యం కోసమే కొత్త పంచాయతీల ఏర్పాటు
-రాష్ట్ర పౌర సంబంధాలు భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి









వికారాబాద్ జిల్లా ( సెప్టెంబర్ 9 జనవాహిని ప్రతినిధి) :- జిల్లాలో నాలుగు సంవత్సరాల శిక్షణకాలం పూర్తి చేసుకున్న 309 మంది పంచాయతీ సెక్రటరీలకు పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలను రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు శనివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రం పాలనా సౌలభ్యం కోసం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. పంచాయతీల ఏర్పాటుతో పాటు కార్యనిర్వాక ఉద్యోగుల నియామకం కోసం కొత్తగా 9 వేలకు పైన పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న 5 వేల 721 మంది పంచాయతీ కార్యదర్శులలో నేడు 5 వేల 38 మందికి పూర్తి కాలపు ఉద్యోగులుగా నియామక పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు.వికారాబాద్ జిల్లాలో 429 మందిలో 309 మంది జూనియర్ పంచాయతీ సెక్రటరీలకులకు పూర్తి కాలపు ప్రభుత్వ ఉద్యోగులుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. నియామక పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులకు మంత్రి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినారు. విధి నిర్వహణలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని మహేందర్ రెడ్డి సూచించారు.అంతకు ముందు జిల్లాకు నూతనంగా మంజూరైన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉప కార్యనిర్వాక ఇంజనీరింగ్ కార్యాలయంను మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టిన ఉద్యమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పటి ప్రజల బాధలను అర్థం చేసుకొని ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ఉత్తమంగా అందించిన సేవలకు ప్రతిఫలంగా ఈరోజు గ్రామ కార్యదర్శులకు రెగ్యులరైస్ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల కోసం తపనపడే ముఖ్యమంత్రి కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. రెగ్యులర్ అయిన వారందరికీ ప్రభుత్వ నిబంధనలు మేరకు అన్ని సదుపాయాలు లభిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ గడ్డం రంజీత్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కాలే యాదయ్య, మహేష్ రెడ్డి, రోహిత్ రెడ్డి,

బీసీ కమిషన్ సభ్యులు శుభ్రత పటేల్,జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ చంద్రకళ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కౌన్సిలర్ అనంతరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, ఈ ఈ పి ఆర్ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ ఆర్డీఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ మయమైన తాండూరు

- విలియమున్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ
- ఈ సారి కూడా తాండూరులో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం
- పైలెట్, పట్నం కలయికతో ప్రతిపక్షాలకు భయం మొదలయింది




వికారాబాద్ జిల్లా తాండూరు జనవాహిణి ప్రతినిధి :- తాండూరు పట్టణం గులాబీ మాయంగా మారింది. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో సమాచార, గనుల, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొట్టమొదటిసారి తాండూర్ కు విచ్చేసిన సందర్భంగా తాండూర్ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని విలియమున్ చౌరస్తా నుండి రైల్వే స్టేషన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి లు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ తన పై నమ్మకంతో రెండవ సారి మంత్రి పదవి ఇచ్చి తాండూరు ప్రాంతానికి సేవ చేసే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు.ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో రోహిత్ రెడ్డిని భారీ మెజారిటీతో తాండూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిపించుకుంద ామన్నారు.

ఎంపి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.... నాలుగు సంవత్సరాల నుంచి నా లక్ష్యం మహేందర్ రెడ్డి,రోహిత్ రెడ్డి కలయికతో టిఆర్ఎస్ పార్టీ నాయకులలో కార్యకర్తలలో మరింత జోష్ పెరిగిందని అన్నారు. ప్రతిపక్షాలకు వీరిద్దరి కలయికతో గుండెల్లో గుబులు మొదలైందన్నారు. భారీ మెజారిటీ తో రోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిమాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం సంతోషకరమైన విషయం అని అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నన్ను తాండూర్ నుండి మరోసారి గెలిపించాలని నాయకులకు కార్యకర్తలను కోరారు.తాండూరుకు మంత్రి, ఎంపీలతో కలిసి తాండూరు అభివృద్ధికి త్వరలో మరిన్ని నిధులు తీసుకువచ్చి తాండూర్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, శ్రీశైల్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్ నాయక్, ఎమ్మెల్యే తండ్రి విఠల్ రెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మణుగూరులో మంత్రి పువ్వాడ పర్యటన

– 35కోట్ల 40 లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- పినపాక నియోజకవర్గం మణుగూరు లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పర్యటించారు.. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు తో కలసి శంఖుస్థాపన లు చేశారు.ముందుగా మణుగూరు లోని అర్బన్ పార్క్ ని ప్రారంభించి, మణుగూరు లో 5 కోట్ల వ్యయం తో నూతనంగా నిర్మిస్తున్న బస్ స్టాండ్ కి శఖుస్థాపన, 5 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం, మున్సిపాలిటీ లో 20 కోట్ల వ్యయం తో డ్రైన్ పనులకు పైలాన్ ని శంఖుస్థాపన చేశారు.అనంతరం బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం లో ఆయన పాల్గొన్నారు.. ముందు ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడి లా పని చేసి మన నియోజకవర్గమే కాకుండా జిల్లా లోని మీ బంధువులకు కూడా బి ఆర్ ఎస్ సంక్షేమ పథకాల గురుంచి తెలపాలని , వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది కి పది గెలిపించు కోవాలని సూచించారు.ఈ సమావేశం లో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే బులెట్ లాంటి వాడని అటువంటి ఎమ్మెల్యే మీకు దొరకడం నియోజకవర్గం చేసుకున్న అదృష్టం అని, రేగా ని గెలిపించి సి ఎం కేసీఆర్ కి కానుక గా ఇవ్వాలని రాబోయే ఎన్నికల్లో ఎలా పని చేయాలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.. ఖచ్చితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి 10 సీట్లు గెలిపించి ముఖ్యమంత్రి కి గిఫ్ట్ గా ఇవ్వాలని అన్నారు.. హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## ఔదార్యం చాటుకున్న దానధర్మ ట్రస్ట్ గంటా రాధ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జనవాహిణి ప్రతినిధి :- దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా ఆధ్వర్యంలో మణుగూరు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుందరయ్య నగర్ గ్రామం మేదర బస్తి కాలనీ ధనరాజ్ అనే తాపీ మేస్త్రి మరణించడంతో వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు వారికి వికలాంగుడనే బాబు కూడా ఉన్నాడు వారికి పూట గడవని పరిస్థితిలో ఉన్నారు ఆ విషయం తెలుసుకున్న దానాధర్మ ట్రస్టు తన టీం తో వారి వద్దకు వెళ్లి వారికి 50 %న్స్త్ర% ల బియ్యం నిత్యవసర సరుకులు కొంత నగదు అందజేశారు.. టీమ్ మెంబర్స్ లక్ష్మి శ్యామల స్వరూపఅనితఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మణుగూరులో జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జనవాహిణి ప్రతినిధి :- ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు గారిని అక్రమ అరెస్టుకు నిరసనగా ఈరోజు పినపాక నియోజకవర్గం మణుగూరులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మాధవి లత, నియోజకవర్గ నాయకులు చందా మధు, బచ్చల భారతి, కూచిపూడి బాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, పసునూరు సీతమ్మ, ధర్మరాజుల శంకర్ ,పురిటి విజయ లక్ష్మి మున్నేరు సా బేగం , మేదరమెట్ల నాగేశ్వ రరావు యార్లగడ్డ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సభ దృష్టికి తేవాలని ఎంపి రంజిత్ రెడ్డిని కోరిన ఎమ్మార్పీఎస్



తాండూర్ సెప్టెంబర్ 9 జనవాహిణి ప్రతినిధి:- ఈనెల 18 నుండి జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశంపై పార్లమెంటులో మాట్లాడాలని నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ బిల్లుపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్న ముఖ్యమంత్రి హామీని నెరవేర్చాలన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెస్తానని 2017లో నిండు అసెంబ్లీలో మాదిగలకు యిచ్చిన మాట నిలబెట్టుకోవాలని
ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కే.మల్లికార్జున్ మాదిగ గుర్తు చేశారు.
గత 29 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగలు మరియు మాదిగ ఉప కులాల ప్రజలు మందకృష్ణమాదిగ నాయకత్వంలో తిరుగులేని పోరాటం చేస్తున్నప్పటికీ పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నరని విమర్శించారు. వర్గీకరణపై కాంగ్రెస్ ద్రోహం చేస్తే యిప్పుడూ బిజెపి చోద్యం చూస్తుందని విమర్శించారు.2014లో ఎలక్షన్ టైమ్ లో బీజేపీ జాతీయ నాయకులు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికీ 9సం" రాలు గడుస్తున్న ఇంకా ఆ మాట నిలబెట్టుకోలేదని చెప్పారు. బిజెపి పార్టీ పై అన్ని పార్టీల ఎంపీ లు ఈ నెల సెప్టెంబర్ 18న ప్రారంభం కానున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్,అంజి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు జాని,ప్రశాంత్, శివాజీ,మోహన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సభ దృష్టికి తేవాలని ఎంపీ రంజిత్ రెడ్డిని కోరిన ఎమ్మార్పీఎస్



తాండూర్ సెప్టెంబర్ 9 జనవాహిణి ప్రతినిధి:- ఈనెల 18 నుండి జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశంపై పార్లమెంటులో మాట్లాడాలని నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి, మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ఎస్సీలను ఏబిసిడి వర్గీకరణ బిల్లుపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్న ముఖ్యమంత్రి హామీని నెరవేర్చాలన్నారు.కేంద్రంపై ఒత్తిడి తెస్తానని 2017లో నిండు అసెంబ్లీలో మాదిగలకు యిచ్చిన మాట నిలబెట్టుకోవాలని
ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కే.మల్లికార్జున్ మాదిగ గుర్తు చేశారు.
గత 29 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగలు మరియు మాదిగ ఉప కులాల ప్రజలు మందకృష్ణమాదిగ నాయకత్వంలో తిరుగులేని పోరాటం చేస్తున్నప్పటికీ పాలకులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నరని విమర్శించారు. వర్గీకరణపై కాంగ్రెస్ ద్రోహం చేస్తే యిప్పుడూ బిజెపి చోద్యం చూస్తుందని విమర్శించారు.2014లో ఎలక్షన్ టైమ్ లో బీజేపీ జాతీయ నాయకులు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి నేటికీ 9సం" రాలు గడుస్తున్న ఇంకా ఆ మాట నిలబెట్టుకోలేదని చెప్పారు. బిజెపి పార్టీ పై అన్ని పార్టీల ఎంపీ లు ఈ నెల సెప్టెంబర్ 18న ప్రారంభం కానున్న అత్యవసర పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ప్రకాష్,అంజి, ఎం ఎస్ ఎఫ్ నాయకులు జాని,ప్రశాంత్, శివాజీ,మోహన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## 'మస్క్ తప్పు చేశావ్.. ఇప్పటికైనా అర్థమవుతోందా?'

ప్రపంచకుబేరుడు, ట్విటర్ బాస్ ఎలాన్ మస్క్‌పై ఉక్రెయిన్ మండిపడుతోంది. గత ఏడాది రష్యా యుద్ధనౌకలపై డ్రోన్ దాడిని నిరోధించేందుకు తన స్టార్‌లింక్ శాటిలైట్ నెట్‌వర్క్‌ని ఉపయోగించడానికి అనుమతిని ఎలా నిరాకరించారనే వివరాలు కొత్త జీవిత చరిత్రలో వెల్లడైన నేపథ్యంలో ఉక్రెనియన్ సీనియర్ అధికారి ఎక్స్?(ట్విటర్)లో స్పందించారు.మస్క్ చాలా పాపానికి పాల్పడ్డాడంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఉక్రేనియన్ అధ్యక్ష సలహాదారు మైఖైలో పోడోల్యాక్ మస్క్ జోక్యం తీరని నష్టానికి, అనేకమంది పౌరుల మరణాలకు దారితీసిందని ఆరోపించారు. ఒకోసారి పొరపాటు తీవ్ర తప్పిదంగా మారుతుంది. ఇది అజ్ఞానం, అహం కలయిక ఫలితం. స్టార్‌లింక్ జోక్యం ద్వారా రష్యన్ నౌకాదళంలో కొంత భాగాన్ని నాశనం చేయడానికి ఉక్రేనియన్ డ్రోన్‌లను అనుమతించి, రష్యా నౌకాదళాన్ని ఉక్రేనియన్ నగరాలపై కాలిబర్ క్షిపణుల దాడికి అనుమతించింది.



ఫలితంగా, అనేకమంది పిల్లలు, పౌరులను పొట్టన పెట్టుకుంటోందంటూ ట్వీట్ చేశారు

# ఎలక్ట్రిక్? వెహికల్? కొన్నారా?

## ఈ 'ఛార్జింగ్?' టిప్స్? తెలుసుకోండి..

పపంచవ్యాప్తంగా ప్రతియేటా సెప్టెంబర్? 9వ తేదీని 'వరల్డ్? ఈవీ డే'గా పరిగణిస్తారు. పర్యావరణానికి మేలు చేసే పనులు చేయడంలో భాగంగా..ఎలక్ట్రిక్? వాహనాలను ప్రమోట్? చేయడం కోసమే ఈ వరల్డ్? ఈవీ డేని జరుపుకుంటారు. ఇక ఇండియాలో ఈవీ సెగ్మెంట్? భారీగా వృద్ధి చెందుతోంది. చాలా మంది ఎలక్ట్రిక్? వెహికిల్?ను కొనేందుకు మొగ్గుచూపుతున్నారు. వీరిలో మీరు కూడా ఉన్నారా? కొత్త ఈవీ కొనాలని చూస్తున్నారా? లేక ఇప్పటికే మీ వద్ద ఓ ఎలక్ట్రిక్? కారు ఉందా? అయితే ఇది మీకోసమే.. ఎలక్ట్రిక్? వెహికిల్స్?ని ఏ విధంగా ఛార్జ్? చేయాలా? ఎలాంటి టిప్స్? పాటించాలి? వంటి వివరాలను ఇక్కడ తెలుసుకుందాము..



### ఓవర్?ఛార్జింగ్? చేయకూడదు.

ఓవర్?గా ఛార్జ్? చేస్తే.. ఈవీ బ్యాటరీ లైఫ్?పై ప్రతికూల ప్రభావం పడుతుంది. కరెక్ట్?గా చెప్పాలంటే.. స్మార్ట్?ఫోన్స్? బ్యాటరీలాగే ఇది కూడా ఉంటుంది. అందుకే.. 100శాతం ఛార్జ్? చేయకండి. ఇంకా చెప్పాలంటే.. లిథియం- ఐయాన్? బ్యాటరీలు 30-80శాతం రేంజ్?లో ఛార్జ్? చేస్తే చాలు.. చాలా ఎఫెక్టివ్?గా పనిచేస్తాయి. పదేపదే 100శాతం ఛార్జ్? చేస్తే.. బ్యాటరీపై ఒత్తిడి పెరుగుతుంది. అందుకే.. ఫుల్? ఛార్జింగ్? చేయకపోవడం బెటర్?. 80శాతం ఛార్జింగ్? ఉండేట్టు చూసుకుంటే సరిపోతుంది.

### వరకు వాడితే.. కష్టమే!

100శాతం ఛార్జింగ్? చేయడం మంచిది కాదన్న విషయం తెలుసుకున్నాము. అయితే.. ఛార్జింగ్? 0శాతం వచ్చేంత వరకు కూడా వాడటం శ్రేయస్కరం కాదు. 20శాతం చూపించినప్పుడే ఛార్జింగ్? మొదలు పెట్టడం మంచిది. అక్కడి నుంచి 80శాతం వరకు ఛార్జింగ్? చేసుకోవచ్చు. ఇలా చేస్తే.. రీజెనరేటివ్? బ్రేకింగ్?తో వచ్చే ఎనర్జీ కూడా స్టోర్? అవుతుంది. ఈవీ ఛార్జింగ్? ఖర్చులు భారీగా తగ్గుతాయి.

ఇదీ చూడండి:- %ఎశీష్ శీ ఎష్టుఅస్త్రవ వఅస్త్రఱఅవ ఏశీశీశ్రీఱఅస్త అఅ ఏఱతీ% : ఇంజిన్?లో కూలెంట్?ను మార్చడం ఎలా?

### సోలార్? ఎనర్జీతో మరింత మేలు..!

దేశంలో సౌర విద్యుత్?కు ఇటీవలి కాలంలో డిమాండ్? పెరుగుతోంది. మీ ఈవీకి కూడా ఈ టెక్నాలజీని ఇవ్వండి! ఇంట్లో చిన్నపాటి సోలార్? ప్యానెల్? పెట్టుకుంటే మంచిది. పైగా.. దీనికి అధికారుల నుంచి అనుమతులు కూడా అక్కర్లేదు. ఆ సోలార్? ప్యానెల్? నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్?ను ఈవీ ఛార్జింగ్? కోసం వాడుకుంటే.. బిల్లు చాలా తక్కువగా వస్తుంది.

### రైడ్? చేసిన వెంటనే ఛార్జ్? చేస్తున్నారా?

మోటార్?కు ఎనర్జీ సప్లై చేస్తున్న క్రమంలో.. లిథియం- ఐయాన్? బ్యాటరీ ఎక్కువ హీట్?ను ఉత్పత్తి చేస్తుందని మీకు తెలుసా? ఇలాంటి సందర్భాల్లో ఛార్జ్? చేస్తే.. బ్యాటరీ లైఫ్? దెబ్బతింటుంది. అందుకే.. రైడ్? ముగిసిన కనీసం 30 నిమిషాలకు ఛార్జింగ్? పెట్టకపోవడం బెటర్?.

# అదానీ పై పెరిగిన నమ్మకం..

## కంపెనీల్లో పెరిగిన పెట్టుబడులు

అదానీ గ్రూప్ షేర్లపై ఇన్వెస్టర్ల విశ్వాసం మళ్లీ పెరిగింది. ప్రస్తుత మార్కెట్ గణాంకాలు కూడా అదే సూచిస్తున్నాయి. అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ శుక్రవారం రూ.11 లక్షల కోట్లు దాటింది.దేశీయ, విదేశీ పెట్టుబడిదారుల నిరంతర కొనుగోళ్ల కారణంగా కంపెనీ షేర్లు మద్దతు పొందుతున్నాయి. ప్రస్తుతం అదానీ గ్రూప్‌కు చెందిన 10 కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో లిస్టయ్యాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు, అదానీ గ్రీన్, అదానీ పోర్ట్స్, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ విల్మార్, అదానీ టోటల్ గ్యాస్, ఏసీసీ, అంబుజా సిమెంట్, ఎన్డీటీవీ ఉన్నాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో గ్రూప్‌లోని 10 షేర్లలో 6 పెరుగుదల కనిపించగా 4 షేర్ల ధరలు స్వల్పంగా తగ్గాయి.అదానీ పవర్ నేతృత్వంలో శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ షేర్ల మంచి పనితీరు కనబరిచాయి. దీని షేరు ధర 3 శాతం పెరిగింది. అదానీ పవర్ షేర్లు పనితీరులో పెరుగుదల నిరంతరంగా కొనసాగుతోంది. అదానీ పవర్ షేర్ ధర ప్రస్తుతం పది నెలల గరిష్ట స్థాయికి చేరుకుంది. షేర్ల ధరలలో నిరంతర పెరుగుదల అదానీ గ్రూప్ ఎమ్‌కాప్‌కు సహాయపడింది. ఒక రోజు ముందుగా అంటే గురువారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత, అదానీ గ్రూప్‌లోని మొత్తం 10 లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మొత్తం రూ. 10 లక్షల 96 వేల కోట్లుగా ఉంది. ఇది శుక్రవారం వ్యాపారం ముగిసిన తర్వాత రూ. 11 లక్షల కోట్లకు పెరిగింది. అదానీ గ్రూప్ కంపెనీల ఎంక్యాప్ ఒక్కరోజులో దాదాపు రూ.7,039 కోట్లు పెరిగింది.జీ-20 సమావేశాల్లో కీలక పరిణామం.. ఆఫ్రికన్ యూనియన్‌కు శాశ్వత సభ్యత్వం



అదానీ గ్రూప్ షేర్లకు ఈ ఏడాది కలిసి రాలేదు. సంవత్సరం ప్రారంభంలో హిండెన్‌బర్గ్ నివేదిక కారణంగా అదానీ గ్రూప్ ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది

హిండెన్‌బర్గ్ నివేదికలో అదానీ గ్రూప్‌పై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత దాదాపు నెల రోజుల పాటు అదానీ గ్రూప్ షేర్లలో ప్రతిరోజూ భారీ పతనం జరిగింది. దీని కారణంగా మార్చి 2023 ప్రారంభంలో అదానీ గ్రూప్ ఎమ్‌క్యాప్ దాదాపు రూ.5 లక్షల కోట్లకు పడిపోయింది. ఆ తర్వాత అదానీ షేర్లు మంచి రికవరీని కనబరిచాయి. వాటి విలువ ఇప్పుడు తక్కువ స్థాయితో పోలిస్తే రెండింతలు పెరిగింది.



# ఇలాంటి ఫుడ్ తింటే 40 ఏళ్ళ తర్వాత కూడా ఫిట్‌గా ఉంటారు..!?

ఈ రోజుల్లో అనుసరిస్తున్న జీవనశైలి కారణంగా ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారు. చెడు ఆహారపు అలవాట్లు, నిద్ర విధానాలలో మార్పులు మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి.ముఖ్యంగా వృద్ధాప్యంలో అనేక సమస్యలు మనిషిని చుట్టుముడతాయి. ఇటువంటి పరిస్థితిలో వృద్ధాప్యంలో మీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

40 ఏళ్ల తర్వాత అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. వాటికి దూరంగా ఉండటానికి మీ జీవనశైలిలో తగిన మార్పులు చేసుకోవడం చాలా ముఖ్యం. మీరు కూడా 40 ఏళ్ల తర్వాత ఆరోగ్యంగా జీవించాలనుకుంటే ఈ చిట్కాలను మీ జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవచ్చు.

40 ఏళ్ల తర్వాత మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి

పెరుగుతున్న వయస్సుతో పురుషుల కంటే మహిళలకు ఎక్కువ సమస్యలు మొదలవుతాయి. ఈ సమయంలో పోషకాహార లోపం కారణంగా వారికి వెన్నునొప్పి, మోకాళ్ల నొప్పులు లేదా ఎముకల నొప్పి వంటి సమస్యలు మొదలయ్యాయి. ఇటువంటి పరిస్థితిలో 40 ఏళ్ల తర్వాత మహిళలు తమ ఆహారంలో కాల్షియం అధికంగా ఉండే వాటిని చేర్చుకోవాలి. కాల్షియం లోపాన్ని అధిగమించడానికి మీరు పాలు, పెరుగు, పండ్లు, జున్ను తినవచ్చు.

ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో తగినంత నీరు ఉండటం చాలా ముఖ్యం. మీరు మీ శరీరాన్ని సరిగ్గా డిటాక్స్ చేయాలనుకుంటే ప్రతిరోజూ కనీసం 3 నుండి 4 లీటర్ల నీరు త్రాగాలి. మీకు కావాలంటే మీరు మీ స్వంతంగా ఒక ప్రత్యేక సీసాని తయారు చేసుకోవచ్చు, తద్వారా మీరు రోజంతా త్రాగిన నీటిని ట్రాక్ చేయవచ్చు.

కనురెప్పలు ఒత్తుగా పెరగాలంటే ఈ చిట్కాలు పాటించాల్సిందే?

పెరుగుతున్న వయస్సుతో ఒక వ్యక్తి జీవక్రియ కూడా మందగించడం ప్రారంభమవుతుంది.

# మీకు కూడా గోర్లు కొరికే అలవాటు ఉందా.. అయితే జాగ్రత్త?

చాలామందికి ఉండే బాడ్ హ్యాబిట్స్ లో గోర్లు కొడకడం కూడా ఒకటి. కొంతమంది ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు మరికొందరు అనవసరంగా గోర్లు కొరుకుతూ ఉంటారు. నిజానికి గోర్లు కొరకడం అన్నది నిజంగా ఒక చెడ్డ అలవాటు అని చెప్పవచ్చు.

ఇలా గోర్లు కొరకడం అన్నది ఆరోగ్యపరంగానే కాకుండా ఆధ్యాత్మికంగా కూడా మంచిది కాదు. కొందరు టైం పాస్ కోసం కూడా గోర్లు కొరుకుతూ ఉంటారు. అది చెడ్డ అలవాటు అని తెలిసి కూడా చాలామంది మానుకోరు. ఒకవేళ మీకు కూడా గోర్లు కొరకే అలవాటు ఉంటే వెంటనే మానుకోండి. మరి గోర్లు కొరకడం వల్ల ఎటువంటి సమస్యలు వస్తాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

గోరు కొరకడం వల్ల దంతాలు పగిలిపోవచ్చు. పళ్ల మీద ఉండే రూట్ తొలగిపోతుంది. దంతాల నష్టానికి కూడా దారి తీస్తుంది. దంతాలు దెబ్బతినడమే కాకుండా గోళ్లలో ఉండే బ్యాక్టీరియా నోటిలోకి చేరిపోతుంది. అవి శుభ్రంగా కనిపించనప్పటికీ కంటికి కనిపించని కోలి, సాల్మొనెల్లా వంటి ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. ఇవి రోగాల్ని వ్యాప్తి చేస్తాయి. గోళ్ళు కొరికినప్పుడు ఈ బ్యాక్టీరియా వేళ్ళ నుంచి నోట్లోకి వెళ్ళి పేగులకు వ్యాపిస్తుంది. ఇది తీవ్రమైన జీర్ణాశయాంతర ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. గోరు కొరికేవారికి బ్రక్సిజమ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అంటే నిద్రలో పళ్ళు కొరికే అలవాటు వస్తుంది.

దీని వల్ల తలనొప్పి, ముఖం నొప్పి, చిగుళ్ళు వాపు, దంతాలు సున్నితత్వం, దంతాలు విరిగిపోవడం కూడా జరుగుతుంది. ఇవే కాదు నిద్రలో పళ్ళు కొరికే సమస్య వల్ల నిద్రకి ఆటంకం ఏర్పడుతుంది. దీని వల్ల



ఇతర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అదే పనిగా గోళ్ళు కొరుక్కునే వ్యక్తులు పరోచినియా బారిన పడతారు. ఇది చేతి వేళ్ళపై ఇన్ఫెక్షన్, ఎరుపు, వాపు, చీముకు కారణమవుతుంది. శస్త్ర చికిత్స ద్వారా గోరు తీసేయాల్సిన పరిస్థితి వస్తుంది. పిల్లలు, యుక్త వయసు వాళ్ళు గోరు కొరకడానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. కొందరు గోర్లు పెరగకుండా ఉండడం కోసం అలా కొరుకుతూ ఉంటాము అని చెబుతూ ఉంటారు. అయితే అలా ఆలోచించేవారు గోర్లను కొరకడానికి బదులుగా నెయిల్ కట్టర్ సహాయంతో గోర్లను కత్తిరించుకోవడం మంచిది.

# ఆహారాన్ని తొందరగా తింటున్నారా..

## అయితే ఇది తెలుసుకోవాల్సిందే?



మామూలుగా చాలా మందికి భోజనం చేసేటప్పుడు తొందర తొందరగా స్పీడ్ గా తినడం అలవాటు. మరికొందరు నెమ్మదిగా నిదానంగా తింటూ ఉంటారు. అయితే అలా నెమ్మదిగా భోజనం చేసే అలవాటు ఉన్నవారు స్పీడ్ గా తినే వారిని చూసి గొప్పగా ఫీల్ అవుతూ ఉంటారు.కానీ చాలామందికి తెలియని ఏ విషయం ఏమిటంటే అలా స్పీడుగా తినడం అన్నది ఆరోగ్యానికి చేటు చేస్తుంది. ఎవరైతే నెమ్మదిగా ఆహారాన్ని నమిలి మింగుతూ తింటారో వారి ఆరోగ్యం బాగుంటుంది అంటున్నారు వైద్యులు. ఆహారాన్ని వేగంగా తినడం వల్ల నోట్లో ఎక్కువసేపు నమలరు. కేవలం ఒకటి రెండుసార్లు నమిలి మింగేస్తారు. ఇదే ఆరోగ్యానికి చేటు చేస్తుంది. ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. మరి భోజనాన్ని వేగంగా తినడం వల్ల ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

ఆహారాన్ని సరిగా నమలకుండా మింగినప్పుడు అది జీర్ణాశయంలో విచ్ఛిన్నం అవడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. ఈ ఎసిడిటీ, ఉబ్బరం వంటివి వచ్చే అవకాశం ఉంది. జీర్ణక్రియ అనేది మొదట మన నోటిలోనే మొదలవుతుంది. ఆహారాన్ని నమలడం ద్వారా ముందే విచ్ఛిన్నం చేయాలి. ఇది శరీరంలో జీర్ణశయంలోకి చేరాక మరింతగా విచ్ఛిన్నమై సులువుగా జీర్ణం అవుతుంది. అదే ఆహారాన్ని నమలకుండా త్వరగా మింగేయడం వల్ల ఆకలి ఎక్కువగా అనిపిస్తుంది. దీనివల్ల అతిగా తినేస్తారు. ముఖ్యంగా బరువు పెరగడానికి ఇది కారణం అవుతుంది.

# మంత్రి గంగుల కమలాకర్ కి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారు విజ్ఞప్తి



పెద్దపల్లి రామగిరి(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్) :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తుల కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున విడుదలవారీగా ఆర్థిక సాయం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి ఆన్లైన్ టెక్నికల్ కారణాలతో కులవృత్తులకు ఆర్థిక సాయం అందలేదు. ఇక ఈ విషయాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ దృష్టికి వెంకటరావుపల్లి గ్రామస్తులు తీసుకురాగా వెంటనే స్పందించిన పుట్ట మధూకర్ కరీంనగర్ లో మంత్రి గంగుల కమలాకర్ ని కలిసి టెక్నికల్ కారణాలతో వెంకట్రావుపల్లి గ్రామానికి కులవృత్తులకు ఆర్థిక సాయం అందలేదని, ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి గంగల కమలాకర్ తప్పకుండా వెంకట్రావుపల్లి గ్రామంలోని కులవృత్తులకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# ఎంపీపీని పరామర్శించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే

**కరీంనగర్ జిల్లా బి.రఆర్ .స్ అధ్యక్షులు జీ.వి రామకృష్ణ రావు**



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు) :- చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కొత్త వినిత గారి తండ్రి బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మామ ఇట్యాల మాధవ రెడ్డి (రిటైర్డ్ %వీజూ%) ఇటివల స్వర్గస్థులు కాగా ఈ రోజు హుస్నాబాద్ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ మరియు హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుదీర్ కుమార్ , కరీంనగర్ భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు జీ.వి రామకృష్ణారావు ఎంపీపీ వీనీత-శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బేతి రాజు రెడ్డి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య నంద్యాల రైతుబంధు బాధ్యులు పెనుకుల తిరుపతి చిగురుమామిడి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్ మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు వెల్దుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే సిరాజ్ మండల నాయకులు నాగలి రాజిరెడ్డి. టిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానంపై వ్యాచరచన పోటీల్లో ప్రతిభ




పెద్దపల్లి:రామగిరి:జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్) :- సామాజిక ఆర్థిక అసమానతలను రూపు మాపడంలో విద్యాపాత్రపై నిర్వహించిన వ్యాచారచన పోటీల్లో రామగిరి మండలం, కల్వచర్ల గ్రామం మారుతి నగర్ కు చెందిన నిమ్మలపూడి శాంతి ప్రతిభ చాటింది జాతీయ విద్యా విధానం 2020 అమల్లోకి వచ్చి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రస్థాయిలో విద్యార్థులు సామాన్య ప్రజల నుంచి ఆంగ్లం తెలుగులో వ్యాసాలను ఆహ్వానించారు మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన నిమ్మలపూడి శాంతి ఇంగ్లీష్ విభాగంలో పంపించిన వ్యాసం తృతీయ స్థానంలో నిలిచింది శుక్రవారం ప్రతిభ చాటిన వారికి గవర్నర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు నగదు పారితోని అందించారు నిమ్మలపూడి శాంతి ప్రస్తుతం ట్రినిటీ కాలేజీలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతుంది జాతీయ స్థాయిలో మూడో స్థానం పొందిన కల్వచర్ల గ్రామానికి చెందిన శాంతి ని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మా వెంకటరమణారెడ్డిఅభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలోగాయా పడిన వ్యక్తిని పరామర్శించిన బీఆర్ఎస్ పిఎ, సిఎస్ ఎస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దపల్లి మంథని నియోజకవర్గం జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్ :- కాటారం మండల వాస్తవ్యులు బొడ్డు బాపు గారు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు అయ్యి చేయి విరిగి శస్త్ర చికిత్స జరగగా వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి, వారు త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఎసిఎస్చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి.


# ఆర్థిక సహాయం అందచేసిన చల్లా నారాయణ రెడ్డి



పెద్దపల్లి మంథని నియోజకవర్గం (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్) :- మహాదేవపూర్ మండల వాస్తవ్యులు చింతకుంట్ల నాగమణి కుమార రోహిత్ తలకి బలమైన దెబ్బ తగిలి హైదరాబాద్ కామినేని హాస్పిటల్ లో చికిత్స పొందు తుండగా అతని న్యూరో సర్జరీ కోసం వైద్య ఖర్చుల కోసం తమని సంప్రదించగా వారికి ధైర్యం చెప్పి,వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన బి ఏర్ ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం (పి ఎ సి ఎస్) చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి.

# ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలే..

**-బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



పెద్దపల్లి మంథని (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్) :- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికం వైపు అడుగులు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజకవర్గం మహదేవ్ పూర్ మండలం పలుగుల గ్రామంలో శ్రీ వీర ఆంజనేయ స్వామి ఆలయంలో చేపట్టిన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో ఆయన పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, స్వామివారి ఆశీస్సులతో మంథనీ ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా వేడుకున్నట్లు తెలిపారు.అనంతరం జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ను ఆలయ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# డి.పి.ఎస్ లో కాళోజి జయంతి ఉత్సవాలు





పెద్ద పెండియాల్ (జనవాహిని న్యూస్ ప్రతినిధి అభిలాష్ చారీ) : పెద్ద పెండియాల్ లోని డి.పి.ఎస్ వరంగల్ పాఠ శాలలో కాళోజి నారాయణ జయం తి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. 2014 వ సంవత్సరం నుండి కాళన్న జయంతిని (సెప్టెంబర్ 9) తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. “బడి పలుకుల భాష వద్దు. పలుకుబడుల భాష ముద్దు” , అని నినదించిన భాషోద్యమకారుడు కాళోజి. తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో, ప్రసిద్ధ తెలంగాణ కవుల, రచయితల, వేషధారణలు ఆకట్టుకున్నాయి. పాఠశాల చైర్మన్ శ్రీ రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు భాష మాధుర్యాన్ని, తెలంగాణ భాష సౌందర్యాన్ని భాష పై తనకున్న అభిరుచిని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ రాకేశ్ రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీమతి మంజుమోల్ శివశంకర్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి కిరణ్మయి ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం..



కామారెడ్డి సెప్టెంబర్ 09 (జనావాహీణి ప్రతినిధి) :- కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన జెడ్పీటీసీ తీగల తిర్మాల్ గౌడ్ ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఐరెని నర్సయ్య , జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు అండెం శంకర్ రెడ్డి, మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గండ్ర మధుసూదన్ రావు ,మండల పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,మండల కుల సంఘాల కమిటి సభ్యులు,ప్రెస్ క్లబ్ అద్యక్షులు బీసు సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు సాప శ్రీనివాస్,విక్రమ్ , ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల శంఖారావం పూరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీశ్ కుమార్



హుస్నాబాద్ గడ్డ సతీష్ కుమార్ అడ్డా తగ్గేదేలే


హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జగన్నాథపురం గ్రామం నుండి హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి , తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అందిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా రాబోవు ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శ్రీ ఒడితల సతీష్ కుమార్ ను గెలిపించాలని ప్రచారం లో పాల్గొన్న చిగురుమామిడి మండల జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్,వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి కరీంనగర్ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్యబి ఆర్ ఎస్ మండల ప్ర ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాసరెడ్డి, బి ఆర్ ఎస్ మండల య సి సెల్ అధ్యక్షులు బేజ్జంకి అంజయ్య, బోయిని సది,ఇందుర్థి ఉప సర్పంచ్ తోట సతీష్, సీతారాంపూర్ గ్రామ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి విష్ణుమాచారీ, గడ్డం అనిల్ కుమార్, చెప్యాల సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం. బీసీల గర్జనను విజయవంతం చేద్దాం

**రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకూరి రవీందర్**



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు ) :- బీసీ సంక్షేమ సంఘం చిగురుమామిడి మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. మండల అధ్యక్షులుగా శ్రీరామోజు రాజ్ కుమార్ (సుందరగిరి)
ప్రధాన కార్యదర్శిగా పిల్లి తిరుపతి (నవాబుపేట)యువత విభాగం అధ్యక్షులుగా మోర ప్రవీణ్ (రేకొండ), ప్రధాన కార్యదర్శిగా గట్టు ప్రశాంత్ (గాగిరెడ్డిపల్లె) లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో బీసీల హక్కుల సాధన కోసం, బిసిల అభ్యున్నతి కోసం కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు యెన్నం ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెసరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## ఆనంద్ దేవరకొండచిత్రం

## గం గం గణెళిశా

దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి.. మిడిల్‌క్లాస్ మెలోడీస్, పుష్పకవిమానం సినిమాలతో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ఆనంద్ దేవరకొండ. ఇక ఈ ఏడాది బేబి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ యంగ్ హీరో నటిస్తోన్న కొత్త చిత్రం 'గం..గం..గణెళిశా' యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇదిలా ఉండగా.. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను డిజిటల్‌గా సమంతా లాంఛ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌కు సంబంధించి మేకర్స్ మరో అప్‌డేట్ ఇచ్చారు. కొంపల్లిలోని రాయచందాని మాల్ లో ఈ ఫస్ట్ లుక్ లాంఛ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నట్లు మేకర్స్ సోషల్ మీడియాలో తెలిపారు. దీనితో పాటు ఆనంద్ దేవరకొండ మాట్లాడిన ఒక వీడియోను వదిలారు. ఈ వీడియోలో ఆనంద్ మాట్లాడుతూ.. ఈ ఇయర్ బేబితో నాకు భారీ బ్లాక్ బస్టర్‌ను అందించారు.




## 'ద్రోహి' మూవీ ఫస్ట్ లుక్ క్రిష్ చేతుల మీదుగా రిలీజ్!

సందీప్ కుమార్ బొడ్డపాటి, దీప్తి వర్మ జంటగా తెరకెక్కుతోన్న చిత్రం 'ద్రోహి'. ది క్రిమినల్ అన్నది ఉపశీర్షిక. గుడ్ ఫెల్లోస్ మీడియా ప్రొడక్షన్స్, సఫైరస్ మీడియా, వెడ్‌నెస్‌డే ఎంటర్టైన్మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత్ రెడ్డి, విజయ్ పెందుర్తి, రాజ శేఖర్ అర్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెలలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను దర్శకుడు క్రిష్ జాగర్లమూడి విడుదల చేశారు.

ఈ సందర్భంగా క్రిష్ మాట్లాడుతూ.. 'సినిమాకు సంబంధించిన లుక్, గ్లింప్స్ చూశా. చాలా బాగుంది. ఈ సినిమాకు చక్కని విజయాన్ని సాధించి సినిమాకు పని చేసిన నటీనటులు, సాంకేతికి నిపుణులు అందరూ మంచి పేరు రావాలి. ఈ సినిమా టీమ్ అందరికీ శుభాకాంక్షలు' అని అన్నారు.

దర్శకనిర్మాతలు మాట్లాడుతూ.. 'చక్కని థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలు చిత్రంలో ఉంటాయి.

నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాక ఈ నెలలో సినిమాను విడుదల చేస్తాం' అని తెలిపారు. కాగా.. ఈ చిత్రంలో సందీప్ కుమార్ బొడ్డపాటి, దీప్తి వర్మ, డెబి, షకలక శంకర్, నిరోజ్, శివ, మహేష్ విట్ట, మెహబూబ్, చాందినీ గొల్లపూడి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## మెగాస్టార్‌తో మృణాల్ రొమాన్స్

సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ తాజాగా సూపర్ ఛాన్స్ కొట్టేసింది. మెగాస్టార్ చిరంజీవి సినిమాలో హీరోయిన్?గా నటించనున్నట్టు తెలుస్తోంది. చిరంజీవి పెద్ద కూతురు సుస్మిత కొణిదెల నిర్మాత ( గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్)గా చిరంజీవి 156వ సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.ఈ సినిమాకి కల్యాణ్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలోనే చిరంజీవితో మృణాల్ రొమాన్స్ చేయనుంది. హను రాఘవపూడి అద్భుతంగా మలిచిన ప్రేమ కావ్యం సీతారామం సినిమాలో సీతగా మృణాల్ ఆడియన్స్ ను అద్భుతంగా మెప్పించింది. మరి మెగాస్టార్ సరసన మృణాల్ ఠాకూర్ ఏ రేంజ్ లో మెప్పిస్తోందో చూడాలి.అన్నట్టు ఈ సినిమాలో ఓ కీలకపాత్రలో అల్లరి నరేష్ నటించనుండటం ఆల్మోస్ట్ ఖాయమని తెలుస్తోంది. తను ఇప్పటికే ఒప్పుకున్న సినిమాను కొంచెం ఆపి మరీ మెగా సినిమా చేయనున్నాడట అల్లరి నరేష్. అలాగే ఈ మెగా 156వ సినిమాలో షామా సికిందర్ ఓ స్పెషల్ సాంగ్ చేయబోతుంది. ఓ వైపు సినిమాలు మరోవైపు సీరియల్స్ తో కెరీర్ ను బ్యాలెన్స్ చేస్తూ వచ్చిన షామా సికిందర్ నాలుగు పదుల వయసులో కూడా ఐటమ్ సాంగ్స్ లో అదరగొడుతుంది. లేటు వయసులో కూడా తన ఫిజిక్ తో ఆకట్టుకుంటుంది. కాబట్టి మెగా ఐటమ్ సాంగ్ లో కూడా బాగానే అలరించవచ్చు.ఐతే, ఓ పక్క మెగాస్టార్ సినిమా కోసం మేకర్స్ ఇన్ని కసరత్తులు చేస్తుంటే.. ఐ బొమ్మ వెబ్సైట్ మాత్రం చిరంజీవికి దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఐ బొమ్మ వెబ్ సైట్ నోట్ లో 'చిరంజీవి సినిమాలు మా వెబ్ సైట్‌లో జనాలు చూసేందుకు ఆసక్తి చూపించడం లేదని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ న్యూస్ కింద ముసలోడి సినిమాలు ఎవ్వడు చూస్తారు అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## యూట్యూబ్‌లో రికార్డు సృష్టించిన శ్రీమంతుడు





టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు ప్రధాన పాత్రలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం శ్రీమంతుడు కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ మూవీ 2015 ఆగష్టు 7న విడుదలై సంచలన విజయం నమోదు చేసుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 140 కోట్లు కలెక్ట్ చేసింది. ఇక ఈ సినిమాతోనే గ్రామాలను దత్తత తీసుకోవడం పాపులర్ అయ్యింది. ఇదిలా ఉండగా.. ఈ చిత్రం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ మూవీ యూట్యూబ్‌లో రికార్డు సృష్టించింది. తాజాగా ఈ మూవీ యూట్యూబ్‌లో 200 మిలియన్స్ (20కోట్ల) వ్యూస్ దాటినట్లు మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు. అయితే ఇందులో విశేషం ఏంటంటే యూట్యూబ్‌లో 200 మిలియన్ల వ్యూస్ దక్కించుకున్న తొలి తెలుగు చిత్రంగా శ్రీమంతుడు రికార్డు కొట్టింది.

## హరిహరవీరమల్లులో కీలక ఘట్టాలు

### యుద్ధ విద్యల్లో శిక్షణ పొందిన పవన్

పవన్‌కల్యాణ్ కీలక పాత్ర పోషిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో మెగా సూర్య మూవీస్ పతాకంపై భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం కోసం పవన్ యుద్ధ విద్యల కోసం 'షావోలిన్ వారియర్ మంక్ అకాడమీ'లో పవన్ శిక్షణ తీసుకున్నారు. ఆయనకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్ హర్ష్ వర్మ కూడా ఈ చిత్రం సందడి చేయనున్నారు. ఈ విషయంపై తాజాగా ఆయన ఓ మీడియాతో మాట్లాడుతూ 'పవన్‌కల్యాణ్ వల్లే నాకు నటనపై ఆసక్తి కలిగింది. పవన్‌తో కలిసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తాను. సెట్‌లో ఎంతో ప్రశాంతంగా ఉండే ఆయన్ను చూసి ఆశ్చర్యపోయాను. చిన్న విషయాన్ని కూడా నిశితంగా ఆలోచిస్తారు. ప్రతి విషయంలోనూ స్పష్టత ఉంటుంది. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం. క్షణాల్లో సీన్ మార్చినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. శిక్షణ ఇచ్చే సమయంలో నాకూ నటనపై ఆసక్తి ఉందని వెల్లడించాను. అంతే లుక్ టెస్ట్ చేయించారు. టెస్ట్ ఓకే అయింది. యాక్టింగ్ చేయాలనే కోరిక నాలో పుట్టడానికి కారణం ఆయనే. 'హరిహర వీరమల్లు' క్లైమాక్స్ ఇంకా చిత్రీకరించాల్సి ఉంది. ప్రస్తుతం దీనితోపాటు బాలీవుడ్ సినిమాల్లోనూ నటిస్తున్నాను' అని అన్నారు.టీవల జరిగిన ఓ కార్యక్రమంలో చిత్ర నిర్మాత ఎ.ఎంరత్నం సినిమా షూటింగ్ గురించి క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది చివరికి సినిమా పూర్తవుతుందని ,






## ఆదికేశ నుంచి సిత్తరాల సిత్రావతి పాట విడుదల

వైష్ణవ్ తేజ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఆదికేశవ' శ్రీలీల కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రంతో అపర్ణా దాస్, జోజు జార్జ్ తెలుగు చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవు తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి 'సిత్తరాల సిత్రావతి' అంటూ సాగే పాటను శనివారం చిత్ర బృందం విడుదల చేసింది. హీరోహీరోయిన్ల మధ్య సాగే మెలోడీ సాంగ్ ఇది. హీరో హీరోయిన్‌ను 'సిత్తరాల సిత్రావతి' అని పిలుస్తూ, ఆమె అందాన్ని పొగుడుతూ పాడే పాట ఇది. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. రాహుల్ సిప్లిగంజ్, గాయని రమ్య బెహరా ఆలపించారు. పార్టీల్లో ఈ పాట మార్మోగనుందని చిత్ర బృందం చెబుతోంది. పక్కా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి నవీన్ నూలి ఎడిటర్‌గా, డడ్లీ, ఆర్థర్ ఎ. విల్సన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు.

# గోపీచంద్,శ్రీనువైట్ల కాంబో

క్లాప్ కొట్టిన దర్శకేంద్రుడు



మ్యాచో స్టార్ గోపిచంద్ హిట్టు చూసి చాలా ఏళ్లయింది. దాదాపుగా తొమ్మిదేళ్లుగా సరైన హిట్టు లేక సతమతమవుతున్నాడు. ఎన్నో ఆశలు పెట్టుకున్న రామబాణం అల్టా డిజాస్టర్‌గా నిలిచింది. తన కెరీర్‌లో రెండు బిగ్గెస్ట్ హిట్లిచ్చిన శ్రీవాస్ సైతం ఈ సారి గోపిను కాపాడలేకపోయాడు. దాంతో కొంత గ్యాప్ తీసుకుని గోపిచంద్ తన కొత్త సినిమాను ప్రారంభించాడు. అది కూడా ఐదేళ్లుగా మెగాఫోన్ పట్టిన శ్రీనువైట్లతో. ఒకప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్న వైట్ల ఇప్పుడు హిట్టు సినిమా తీయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. పిలిచి మరీ ఆఫర్ ఇచ్చిన రవితేజకు అమర్ అక్బర్ ఆంటోని రూపంలో డిజాస్టర్ సినిమా ఇచ్చాడు. ఆ తర్వాత ఇప్పటివరకు శ్రీనువైట్ల మరో సినిమా చేయలేదు. అయితే చాలా మంది ఈ దర్శకుడి సినిమాలను విపరీతంగా ఇష్టపడుతుంటారు. ఇప్పుడంటే టైమ్ బాలేక సరైన సినిమాలు పడట్లేదు కానీ.. దూకుడు వరకు ఆయన సినిమాలు జనాలకు ఓ ఎంటర్‌టైనమెంట్ ఫార్ములా. కేవలం పోస్టర్ పైన ఆయన పేరు కనిపిస్తే అప్పట్లో థియేటర్‌లకు పరిగెత్తిన జనాలు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. అలాంటి డైరెక్టర్ ఇప్పుడు పతాళంలోకి పడిపోయాడు. ఆ మధ్యన ఢీ సీక్వెల్ అంటూ ప్రకటించినా.. అది కార్య రూపం దాల్చలేదు. ఇక ఎట్టకేలకు మ్యాచో స్టార్‌ను ఒప్పించి ఓ ఫ్యామిలీ కథను చేయబోతున్నాడు.కేవి గుహన్, గోపి మోహన్ వంటి స్టార్ టెక్నిషియనలు ఈ సినిమాకు పని చేస్తున్నారు. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా శనివారం ఘనంగా పూజా కార్యక్రమాలు జరుపుకుంది. ఈ వేడుకకు దర్శకేంద్రడు రాఘవేంద్రరావుతో పాటు మైత్రీ నిర్మాత నవీన్ ఎర్నేని గెస్ట్‌లుగా వచ్చారు. ఈ సినిమాకు చైతన్య భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. వీలైనంత త్వరగా షూటింగ్ స్టార్ట్ చేసి వచ్చే ఏడాది ద్వితియార్థంలో సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.